# ఇళ్ళ నిర్మాణాల వేగం పెంచండి

**: టెలి కాన్ఫరెన్స్ లో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.జి.సృజన**

**కర్నూలు, జూన్ 22, ప్రభాతవార్త :** ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి స్టేజ్ కన్వర్షన్ మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని హౌసింగ్ ఇంజనీర్ లను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఆదేశించారు. గురువారం ఎంపిడిఓలు, హౌసింగ్ ఇంజనీర్ లతో ఇళ్ళ నిర్మాణాల పురోగతి, ఉపాధి హామీ పనుల అమలు పై కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెలాఖరు నాటికి బిలో బేస్మెంట్ స్థాయి నుండి బేస్మెంట్ స్థాయికి అన్ని ఇళ్ల రావాలని కలెక్టర్ ఎంపిడివోలను ఆదేశించారు.. అలాగే బేస్మెంట్ స్థాయి నుండి పూర్తి స్థాయికి కూడా పురోగతి చాలా తక్కువగా ఉందని, స్టేజ్ కన్వర్షన్ల మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ హౌసింగ్ ఇంజనీర్ లను ఆదేశించారు.. థర్డ్ ఆప్షన్ ఇళ్ళ నిర్మాణాల పురోగతి కూడా తక్కువగానే ఉందని, శుక్రవారం ఈ అంశంపై టెలికాన్ఫరెన్స్ తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. బుధవారం నాడు బిబిఎల్ నుండి బిఎల్ స్టేజ్ కన్వర్షన్ పనులలో జీరో పురోగతి సాధించిన కర్నూలు రూరల్, హాలహర్వి, ఆలూరు, పెద్దకడబూరు, ఆదోని రూరల్, గూడూరు అర్బన్, కోడుమూరు ఎంపిడిఓ లతో మాట్లాడుతూ ఇచ్చిన లక్ష్యాలు తక్కువ ఉన్నప్పటికీ కూడా జీరో పురోగతి సాధించడం ఏంటని ఎంపిడిఓల మీద కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఇచ్చిన లక్ష్యాలను సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఎంపిడిఓ లను కలెక్టర్ ఆదేశించారు. బేస్మెంట్ లెవెల్ స్థాయి నుండి కంప్లీషన్ స్థాయి వరకు ఏ ఒక రోజు కూడా జీరో పురోగతి ఉండకూడదని చెప్పున్నాప్పటికీ కూడా గత రెండు రోజుల నుండి జీరో పురోగతి ఉండడం ఏంటని కర్నూలు హౌసింగ్ ఏఈ ని నిలదీశారు.. జీరో పురోగతి సాధిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.. వర్షాలు పడినా కూడా లేబర్ మొబిలైజేషన్ శాతం తక్కువ నమోదు కాకుండా తగిన చర్యలు



తీసుకోవాలని డ్వామా పిడి ని ఆదేశించారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ కి సంబంధించిన వివరాలను బ్లూ ఫ్రాగ్ యాప్ నందు నమోదు చేసే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. టెలికాన్ఫరెన్స్లో హౌసింగ్ పిడి, డ్వామా పిడి, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.


కర్నూలు I నంద్యాల
వార్త
23 జూన్ , 2023 శుక్రవారం పేజీలు 4


# ఉన్నతాధికారల దగ్గరకు వెళ్లేందుకు ప్రయత్నం..





**మాకు న్యాయం చేయాలంటు గురువారం కర్నూలు ఉన్నతాధికారుల దగ్గరకు వెలుతున్న బాధిత కుటుంబసభ్యులను, గ్రామస్థులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు బాధిత కుటుంబసభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. మీకు న్యాయం చేస్తున్నాము కదా ఎందుకు ఉన్నతాధికారుల దగ్గరకు పోతారని పోలీసులు అడ్డకోవడంతో తీవ్ర మస్థాపం చెందిన బాధిత కుటుంబ సభ్యులైన మైనర్ బాలిక,తల్లి లక్ష్మి,తండ్రి అర్జున్‌లు వంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించగా గ్రామస్థులు నీళ్లు తీసుకువచ్చి వారిపై పోసి ప్రయత్నాన్ని విరమింప చేశారు. దీంతో గ్రామంలో పరస్థితి ఉద్రిక్తతంగా మారింది.**

- అడ్డుకున్న పోలీసులు
- ఆత్మహత్య చేసుకునేందుకు ప్రత్నించిన కుటుంబసభ్యులు

**గోనెగండ్ల జూన్ 22 ప్రభాతవార్త**

గత నాలుగు రోజుల క్రితం గంజహళ్ళి గ్రామంలో మైనర్ బాలిక పై అత్యాచార యత్నం జరిగింది .పోలీసులు ముద్దాయి, ఆయన భార్యపై కేసు నమోదు చేశారు. అయితే వారికి సహకరించిన మరో ముగ్గురు ఉన్నారు వారిపై కూడా కేసు నమోదు చేయాలి మాకు న్యాయం చేయాలంటు గురువారం కర్నూలు ఉన్నతాధికారుల దగ్గరకు వెలుతున్న బాధిత కుటుంబ సభ్యులను, గ్రామస్థులను పోలీసులు అడ్డుకున్నారు.దీంతో పోలీసులకు బాధిత కుటుంబసభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.సంఘటన జరిగిన రోజు రాత్రే ముద్దాయి ఆయన భార్యను అరెస్టు చేశాం మీకు న్యాయం చేస్తున్నాము కదా ఎందుకు ఉన్నతాధికారుల దగ్గరకు పోతారని పోలీసులు తీవ్రస్థాయిలో అడ్డకోవడంతో తీవ్ర మస్థాపం చెందిన బాధిత కుటుంబ సభ్యులైన మైనర్ బాలిక,తల్లి లక్ష్మి,తండ్రి అర్జున్‌లు వంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించారు. గ్రామస్థులు నీళ్ల తీసుకువచ్చి వారిపై పోసి ప్రయత్నాన్ని విరమింప చేశారు.దీంతో గ్రామంలో పరస్థితి ఉద్రిక్తతంగా మారింది. పోలీసులు గ్రామస్థుల మధ్య తోపులాట జరిగింది.లక్ష్మి సొమ్మసిల్లి పోవడంతో చికిత్స నిమిత్తం కర్నూలు అసుపత్రికి తరలించారు.జరిగిన సంఘటనపై ఎస్‌ఐ తిమ్మారెడ్డి మాట్లాడుతూ బాధితులు ఫిర్యాదు ఇచ్చిన మేరకు ముద్దాయిని సహకరించిన ఆయన భార్యను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగింది.ఈ కేసులో ఇతరులు ఎవరైనా నిందితుడికి సహకరించి ఉంటే విచారణ జరిపి వారి పై కూడా కేసు నమోదు చేస్తామన్నారు.

# కొలిమిగుండ్ల వాసుల చెత్త కష్టాలు తీరెదెన్నడో ..!



- గ్రీన్ అంబాసిడర్లు వున్నా.. పలితం సున్నా..
- పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలను వీడని 'చెత్త' కష్టాలు
- ఇంట్లో చెత్త ఎక్కడ వేయాలో తెలియక శాంతినగర్ ప్రజల కష్టాలు
- మురికి కూపంగా ఎర్రవాగు
- చెత్త కుప్పలుగా ప్రధాన రహదారులు

**కొలిమిగుండ్ల, జూన్ 22, ప్రభాతవార్త**

ముఖ్యంగా అర్‌టిసి బస్టాండు వెనుకగల శాంతినగర్ వైపు పంచాయతీ సిబ్బంది కన్నెత్తి చూడడంలేదు. ప్రజల నుండి పిర్యాదులు వస్తున్నా పంచాయతీ అధికారులు తమ నిర్లక్ష్య ధోరణిని మాత్రం వీడడంలేదు. దీంతో కొలిమిగుండ్ల ప్రజలను 'చెత్త కష్టాలు తీరెదెన్నడో' అంటూ ఆవేదన చెందుతున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామ పరిపాలనా సౌలభ్యం కోసం ప్రత్యేక ఉద్యోగులు, సిబ్బందిని అందుబాటులోకి తీసుకవచ్చింది. కానీ మండలకేంద్రమైన కొలిమిగుండ్లలో మాత్రం ప్రజలకు కనీసం చెత్త కష్టాలు తీరడంలేదు. దీంతో 'ఇంకెన్నాళ్లీ చెత్త కష్టాలు' అంటూ ప్రజలు అవేదన చెందుతున్నారు. మండలకేంద్రమైన కొలిమిగుండ్లలో సుమారు 10వేలకు పైగా జనాభా నివసిస్తున్నారు. మండలకేంద్రం కావడంతో ఎక్కువగా ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, కార్మికులు, వివిధవర్గాల ప్రజలు, నివసిస్తున్నారు. అయితే వీరు ప్రతిరోజు ఇంట్లో లభించే చెత్తను ఎక్కడ వేయాలో తెలియక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.




• వివరాలు 2లో


**పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం ..**

**కొలిమిగుండ్ల పట్టణ ప్రజలకు శాపంగా మారింది. చిన్నచిన్న పల్లెల్లోనూ చెత్త సేకరణ చేస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో కర్షకులు, కార్మికులు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు నివసించే కొలిమిగుండ్ల మండల కేంద్రంలో మాత్రం పంచాయతీ అధికారులు చెత్త సేకరణపై దృష్టి పెట్టకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. అన్నీ వున్నా అల్లుడు నోట్లో శని అన్న చందంగా .. గ్రామ పంచాయతీలో అన్ని వ్యవస్థలు, సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు అందుబాటులో వున్నా గ్రామంలో చెత్త సేకరణపై మాత్రం అధికారులు దృష్టి సారించడం లేదు.**

# రేషన్ బియ్యం దందా.. చేస్తే ఉక్కుపాదం

- 54 మంది ముద్దాయిలు అరెస్టు
- 14 వాహనాలు సీజ్, 950 క్వింటాళ్ళ బియ్యం స్వాధీనం
- జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి



**నంద్యాల క్రైం, జూన్ 22, ప్రభాతవార్త:** పేదలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని రవాణా చేసి దందాకు పాల్పడితే ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించేంది లేదని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం ఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వారిపై విస్తృత దాడులు, 54 మందిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని, 14 వాహనాలు సీజ్,950 క్వింటాళ్ళ రేషన్ బియ్యం విలువ రూ.11.38 లక్షలు ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా రేషన్ బియ్యం తరలిస్తున్నా, అనుమానం వచ్చిన ఎస్‌బి పోలీసులు, సివిల్ పోలీసుల సహాయంతో దకాయి అపరేషన్ ద్వారా ఉక్కుపాదం మోపడంతో పాటు జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు. అక్రమ రవాణా చేస్తున్నట్లు అనుమానం వస్తే పూర్తి సమాచారంతో పోలీసులు అక్కడికి వాలిపోతారని తెలిపారు. పేదవాడి జీవన పరిణామ స్థాయిని పెంచాలని ప్రభుత్వం చుస్తుండగా ఏవరైనా ప్రజలను మోసగించి మధ్యపెట్టి బియ్యాన్ని కొన్నా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# టీజి భరత్ సమక్షంలో టిడిపిలో చేరిన మహిళలు

**రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలువాల్సిన అవసరం ఉంది.. : టీజి భరత్**

**కర్నూలు న్యూసిటి, జూన్ 22, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని 43వ వార్డు ఇందిరాగాంధీ నగర్‌కు చెందిన మహిళలు కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ టీజీ భరత్ సమక్షంలో టిడిపిలో చేరారు. మౌర్యా ఇన్‌లో జరిగిన ఈకార్యక్రమంలో టీజీ భరత్ వీరికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలువాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రబాబు నాయుడు వస్తేనే రాష్ట్రం అభివృద్ది చెందుతుందన్నారు. కర్నూలులో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అన్నివిధాల అభివృద్ది చేస్తానని హామి ఇచా చ్చరు. ఈసందర్బంగా భవిష్యత్తుకు గ్యారెంటి కరపత్రాలు అందించి వివరించారు. అనంతరం టిజి సంస్థల అద్వర్యంలో చేపట్టిన ఉచిత వైద్య పరీక్షల కరపత్రాలను అందజేశారు. రూ.3 వేలు విలువగల వైద్యపరీక్షలు కర్నూలు ప్రజల కోసం ఉచితంగా అందిస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి నేతలు రాజశేఖర్‌రెడ్డి, శివన్న, నరేష్, ఈశ్వరయ్య, మహిళలు మేరి, జయమ్మ, ఝాన్సీ, కెజియా, దేవమ్మ, పర్వీన్ బేగం, రేష్మా, అసియా, రెహానా తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి జిల్లాలో.. 31 ఇంటర్ కళాశాలలకు నోటీసులు

- నిబంధనలు, వసతులు లేని కళాశాలలకు..

**నంద్యాల విద్య, జూన్ 22, ప్రభాతవార్త:**



ఉమ్మడి కర్నూలు జిల్లాలో వసతులు, నిబంధనలు పాటించని 31 ఇంటర్ జూనియర్ కళాశాలలకు షోకాజ్ నోటీసులు జారీచేసినట్లు ఆర్ఐఓ గురువయ్యశెట్టి తెలిపారు. చాల కళాశాలలు గత ఏడాదికి రెన్యువల్ చేయించుకోకపోవడం, సరైన వసతులు కల్పించలేకపోవడం చాల ఉన్నాయని వాటిలో కొంతమంది కొన్ని నిబంధనలు పాటించినట్లు రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారని తెలిపారు. నంద్యాల జిల్లాలో 15, కర్నూలు జిల్లాలో 16 కళాశాలలు నిబంధనలు వసతులు లేనివి ఉన్నాయని పేర్కొన్నారు. వీటన్నింటికి కమిటీ ఏర్పాటుచేశామని కమిటీ విచారణ చేసి రిపోర్టు మేరకు రాష్ట్రఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని తెలిపారు. జిల్లాలో 328 జూనియర్ కళాశాలలు ఉన్నాయని ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ 153 అత్యధికంగా ఉన్నాయన్నారు. ప్రైవేట్ కళాశాలలు, రిజిష్టర్డ్ లీజ్ డాక్యుమెంట్ సొసైటి పేరుమీద ఉందా లేదా భవనం ఏరియా, ప్లాన్‌తో పాటు సొసైటి అనుమతి ఎంతవరకు ఉంది అనే అంశాలతో పాటు లెటర్అఫ్ ఇండెంట్‌లో అడ్రస్ మేరకు కళాశాల ఆ ప్రాంతంలోనే ఉందా మరోచోటకు సిఫ్ట్ చేశారా, కమిషనరు ఉత్తర్వులు ఉన్నాయా అనే అంశాలపై విచారణ చేస్తామన్నారు. సొసైటి ప్రొవిజనల్ అనుమతితో పాటు కళాశాలలకు 5 కిలో మీటర్ల పరిధిలో ఆడుకోవడానికి అనువైన ఆటస్థలం ఎకరాల్లో ఉండాలని, అగ్నిమాపక సర్టిఫికెట్‌తో పాటు మున్సిపల్ అధికారులు ఇచ్చే శానిటేషన్ సర్టిఫికెట్, క్లీన్ అండ్ గ్రీన్, ట్రాఫిక్ పోలీసులు ఇచ్చే నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ వంటి అంశాలు పరిశీలిస్తారు. పట్టణంలో పలుచోట్ల రోడ్లపక్కనే జూనియర్ కళాశాలలు విచ్చలవిడిగా ఏర్పాటు చేశారు. పోలీసు అధికారులు ఏవిధంగా సర్టిపికెట్ ఏవిధంగా ఇచ్చారో వారికే తెలియాలి. కళాశాలలకు సంబంధించి ఫిక్స్‌డి డిపాజిట్ కింద రూ.2 లక్షలు డిపాజిట్ చేసి ఉండాలి. ఆర్ఐఓ, ఇంటర్ బోర్డు సెక్రెటరీ జాయింట్ అకౌంట్లతో ఈ నిధులు బ్యాంకులో ఉండాలి. ఏమాత్రం తీసుకోవడానికి అవకాశం లేదు. ఇంటర్ ఆర్జేడి అనుమతితోనే ఈ కళాశాలలకు అనుమతి ఉంటుంది. ప్రైవేట్ కళాశాలల యజమాన్యాలు రాజకీయ వత్తిళ్లు తెస్తారని నిబంధనలు పాటించని కళాశాలలపై ఇంటర్‌బోర్డు సెక్రెటరీ శేషగిరి రావు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అదేశాలు జారీచేశారని తెలిపారు. కళాశాలలు షాపింగ్ కాంప్లేక్స్‌పైన చాల కళాశాలలు నడుస్తున్నాయని నిబంధనలు పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. అనుమతులు సమయాలు గడిచిపోయినప్పటికి రెన్యూవల్ చేయిఇంచుకోవాల్సిన కళాశాలలు ఉన్నాయన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రైవేట్, అన్ ఎయిడెడ్ కళాశాలలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని సూచించారు.

# జిల్లాలో పోలీసులు వైసీపీ తొత్తులుగా మారారా?

- నంద్యాల్లో క్రైం రేటు పెరగడానికి వైసీపీ నాయకులే కారణం కాదా?
- చిన్నబాబు ఆత్మహత్యకు పోలీసు వేదింపులే...

**నంద్యాల, జూన్ 22, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా క్రైం రేటు పెరగడానికి వైసీపీ నాయకులే ప్రధాన కారణమని పోలీ సులు వైసీపీ నాయకులకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జీ ఎన్ఎండి ఫిరోజ్‌లు ఆరోపించారు. గురువారం పోలీసుల వేదింపులతో ఆత్మ హత్య చేసుకున్న కుటుంబాన్ని పరమార్శించారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నంద్యాల్లో పోలీస్ వ్యవస్థ చిన్నాబిన్నం అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులు చెప్పిన వారిపై కేసులు పెడుతూ వారిని వేదిస్తు ఉండడం



వల్లే ఆత్మహత్యలు పెరిగిపోయాయని దీనికి కారణం పోలీసులు వైసీపీ నాయకుల మాటలు వినడమే అన్నారు. గతంలో ఆటో డ్రైవర్ అబ్దుల్ సలాం కుటుంబాన్ని వేధించడం వల్లే ఆత్మహత్య చేసుకున్నారని అదే సంఘటన తిరిగి పునరావృతం అయిందని పేర్కొన్నారు. పోలీసులు వేధించడం, కొట్టడంతోనే మనస్థాపానికి గురైన చిన్నబాబు తన సెల్ఫి విడియో తీసుకొని ఆత్మహత్య చేసుకున్న పోలీసులు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వెళ్లితే వైసీపీ నాయకులకు తప్పా నిజమైన బాధితులకు న్యాయం జరగడం లేదని వారు పేర్కొన్నారు. నంద్యాల డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డిని కలిసి చిన్నబాబు కుటుంబానికి న్యాయం చేయాలని వారు కోరారు.

# మట్టిమాఫియాపై జిల్లా కలెక్టరు ఉక్కుపాదం

- టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు
- అనుమతులు లేనిచో తీవ్ర చర్యలు
- ప్రభాతవార్తకు స్పందన



**నంద్యాల, జూన్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల జిల్లాలో ప్రతి రోజు మట్టి అక్రమ ంగా తరలిం పుపై పత్రికల్లో వస్తున్న వార్తలను దృష్టిలో వుంచు కొని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ వ ం ట్టి వ ా ఫ ీ య ా నాయకులపై అక్రమ తరలింపులపై ఉక్కుపాదం మోపారు. గురువారం జిల్లాలో రెవిన్యూ, కెసి కెనాల్, భూగర్భ గనులశాఖ, పోలీస్ అధికారులతో టాస్క్‌ఫోర్స్ కమిటీని నియమించారు. తెలుగుగంగ ఎస్ఈ వెంకటరమణయ్య, కెసి కెనాల్ ఈఈ తిరుమలేశ్వర్‌రెడ్డి, జిల్లా భూ గర్భ గనుల శాఖ అధికారి రామచంద్ర అధ్వర ్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఏవరైనా మట్టిని, ఇసుకను, గ్రావెల్‌ను రెవినూ ్య భూమి నుంచి తరలించాలంటే అనుమతులు అన్‌లైన్ నందు ధరఖాస్తు చేసుకోవాలని అదేశించారు. జిల్లాలోని నీటిపారుదల చెరువులు, చిన్ననీటి పారుదల చెరువులు రెవిన్యూ భూముల యందు మట్టిని తరలించెందుకు ఆ ంధ్రప్రదేశ్ మైన్స్ వెబ్‌సైట్ నందు ధరఖాస్తుచేసుకోవాలి. బ్లాక్ స్పాట్‌ను గుర్తించి ఇప్పటికే కొన్ని వాహనాలను సీజ్ చేశామని ఏవరికైనా మట్టి అవసరమైతే క్యూబిక్ మీటరు ప్రకారం రేటు చెల్లించి అనుమతులు తీసుకోవాలని సూచించారు. వీటితో పాటు ఒక క్యూబిక్ మీటరుకు నార్మల్ ఫీజు రూ.45లు, కన్సరేడేషన్ ఫీజు రూ.45, డిఎంఎఫ్ 30 శాతం ఫీజు రూ.13.5 మెరిట్ 2 శాతం ఫీజు 0.90, ఇన్‌కంటాక్స్ సెస్స్ 2 శాతం రూ.0.90శాతంతో పాటు స్టేషనరీ, ట్రాన్‌సిట్ ఫార ంలతో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# పండగ ప్రశాంతంగా జరగాలంటే అందరి సహకారం అవసరం

- 29న తొలిఏకాదశి, బక్రీద్ పండగలు
- మతసామరస్యంతో పండగలు జరుపుకోవాలని పిలుపు



**ఆదోనిటౌన్, జూన్22, ప్రభాతవార్త ;** పండగలు ప్రశాంత వాతావరణంలో జరగాలంటే ఆయా కమ్యూనిటీ ప్రజల సహకారం ఎంతో అవసరమని జిల్లా ఎస్పీ క్రిష్ణకాంత్, సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్ సూచించారు. గురువారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్‌హాల్‌లో డీయస్పీ శివనారాయణ స్వామి అధ్యక్షతన ఈనెల 29వ తేదీన జరగబోయే తొలి ఏకాదశి, బక్రీద్ పండదగల సందర్బంగా ఆయా హిందూ, ముస్లీం మతపెద్దలతో పీస్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ఎస్పీ, ఆదోని సబ్‌కలెక్టర్ పాల్గొన్నారు. ముందుగా జిల్లా ఎస్పీ క్రిష్ణకాంత్ టూటౌన్, ట్రాఫక్ పోలీస్‌స్టేషన్‌లను పరిశీలించారు. ఆదోని ఇలవేల్పు మహాయోగి లక్ష్మమ్మవ్వ, అతి పురాతనమైన షాహిజామియా మసీదును సందర్శించారు. అనంతరం పీస్ కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. ఒకరిని ఇబ్బంది పెట్టి పండగలు జరుపుకోవద్దని సూచించారు. చట్టాన్ని తమ చేతుల్లో తీసుకొని ఇబ్బంది పడవద్దని, ఏ సమస్య వచ్చినా తమదృష్టికి తీసుకురావాలని సూచించారు. పీస్ కమిటీ అంటే ఆ ప్రాంతంలో మతాల, కులాలవారి సమస్యలను చర్చించి వారి సమస్యలను పరిష్కరించేందుకే కమిటీ నిర్వహిస్తామన్నారు. అక్కడ సమస్య ఉంటే తమదృష్టికి తెస్తే ఆ ప్రాంతంలో బందోబస్తు నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. అందుకు తమ ప్రాంత ప్రశాంత వాతావరణంలో పండగలు జరుపుకోవాలంటే అందరి సహకారం ఎంతో అవసరమని తెలిపారు. పండగలను సోదరభావం, ఐక్యతతో నిర్వహించుకోవాలని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ఎక్కువశాతం పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఉందని, పండగలు వస్తే ఆయా ప్రాంతంలోని మసీదులు, గుళ్ల వద్ద రోడ్లు బ్లాక్ చేస్తారని, పీస్ కమిటీకి వస్తే ఏమైనా జరిగితే మాపైనే కేసులు బనాయిస్తారని, సమస్యలతో ఆయా మతపెద్దలు ఎస్పీకి విన్నవించారు. దీంతో ఎస్పీ వారి సమస్యలను విని వెంటనే పరిష్కారం అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. అనంతరం తహసీల్దార్ వెంకటలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి పాల్గొన్నారు. పండగలకు ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోయశాంత, మార్కెట్‌యార్డు చైర్మన్ మజర్‌అహ్మద్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సిసిరాదీప్తి, సీఐలు విక్రమసింహ్, శ్రీనివాస నాయక్, నరసింహరాజు, పార్థసారథి, నిరంజన్‌రెడ్డి, ఎస్ఐలు విజయలక్ష్మి, చిన్న పీరయ్య, ఆయా మతపెద్దలు ప్రకాష్‌జైన్, దేవరాజ్‌దోకా, దేవిశెట్టి ప్రకాష్, ఖాజీ అల్తాఫ్‌హుసేన్, ముక్తర్‌అహ్మద్, కునిగిరి నీలకంఠ, అశ్వర్థనారాయణ, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా కేజీబీవీల్లో నియామకాలు - జేసీ నారపురెడ్డి మౌర్య

**కర్నూలు, జూన్ 22, ప్రభాతవార్త :** కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయాల్లో జరుగుతున్న కాంట్రాక్ట్ టీచర్స్ నియామకాలు పారదర్శకంగా జరుగుతున్నాయని జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య స్పష్టం చేశారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో కేజీబీవీ ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించి జాయింట్ కలెక్టర్ నారాపు రెడ్డి మౌర్య పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మౌర్య మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాలలోని 233 ఖాళీలకు గాను 7850 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఒక పోస్టుకు ముగ్గురు చొప్పున 634 మంది అభ్యర్థుల లిస్ట్ వచ్చిందన్నారు. మెరిట్‌ను బట్టి నూటికి 85 మార్కులు అనగా ఎస్ఎస్‌సీకి 10 మార్కులు, ఇంటర్మీడియట్ కు 10 డిగ్రీ కి 30 ఈ విధంగా క్యాలిక్యులేట్ చేయడం జరుగుతుందన్నారు. గతంలో కేజీబీవీలో పని చేసిన వారికి పని చేసిన సమయం ఆధారంగా గరిష్ఠంగా 8 మార్కులు అదనంగా కలుపుతామన్నారు. ఇలాంటి వన్నీ కలిసి మొత్తం 85 మార్కులు, స్కిల్ టెస్ట్‌కు 15 మార్కులుంటాయన్నారు.




2లో





# కొలిమిగుండ్ల వాసుల చెత్త కష్టాలు తీరెదెన్నడో ..!

(మొదటి పేజీ తరువాయి ) : మండలకేంద్రం, పెద్ద పంచాయతీ అయినప్పటికీ ఇంటింటి చెత్త సేకరణ చేపట్టకపోవడం పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం అర్థమవుతోంది. ప్రభుత్వం చెత్తసేకరణ కోసం లక్షలాది రూపాయలను వెచ్చించి, గత ప్రభుత్వాలు డంపింగ్‌యార్డ్ నిర్మాణాలు చేపట్టాయి. పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్మికులు, చెత్త బండ్లు, వాహనాలు అన్నీ అందుబాటులో వున్నా ప్రజల నుండి చెత్తను సేకరించక పోవడం తీవ్ర విమర్శలకు తావిసోత ంది. ఇంటింటి నుండి చెత్త సేకరిస్తామంటూ గతంలో పొడి చెత్త, తడిచెత్త కోసం అంటూ ప్రజలకు లక్షలు వెచ్చించి చెత్త బుట్టలను సైతం పంపిణీ చేశారు. అన్నీ అందుబాటులో వున్నా చెత్త సేకరణ ప్రారంభం కాకపోవడం కొలిమిగుండ్ల ప్రజలకు చెత్త కష్టాలు తీరడం లేదు. కోట్లాది రుపాయాలు వివిధరకాల పన్నుల రూపంలో చెల్లిస్తున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని ప్రజలు వాపోతున్నారు. చేసేది లేక చెత్తను సంచుల్లో వేసుకొని ప్రధార రహదారుల పక్కన, సమీపంలోని ఎర్రవాగులో పడేయాల్సిన దుస్థితి నెలకొందని వాపోతున్నారు.

**కంపు కొడుతున్న కొలిమిగుండ**

**-మురికి కూపంగా ఎర్రవాగు:** మరోవైపు మండలకేంద్రమైన కొలిమిగుండ్లలో వీధులు, కాలువలు, అపరిశుభ్రంగా మారి, వాగులు మురికి కూపంగా తయారై కంపు కొడుతున్నాయి. ప్రజలు వేసిన చెత్తతో ఎర్రవాగు మురికి కూపంగా మారి దుర్వాసన వెద జల్లుతూ, దోమలకు నిలయంగా మారింది. ఎర్రవాగుకు ఓవైపు ఎస్సీ కాలనీ, మరోవైపు బీసీ కాలనీలో ప్రజలు నివసిస్తున్నారు. దీంతో అంటు వ్యాధులు ప్రబలే ముప్పు పొంచి వుందని పలువురు భయపడుతున్నారు. ఎప్పుడు ఏరోగాలు ప్రబలుతాయోనని ప్రజలు తీవ్ర అందోళన చెందుతున్నారు. పారిశుద్ధ్య లోపంతో రోగాలు ప్రబలే ప్రమాదమున్నా అధికారులు గ్రామంలో పర్యటించిన పాపాన పోవడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. కొలిమిగుండ్ల కంపు కొడుతున్నా, పంచాయతీ అధికారులు పట్టించు కోవడం లేదని గ్రామ ప్రజలు విమర్శిస్తున్నారు. ముఖ్యంగా బస్టాండు వెనుక వైపు గల శాంతినగర్ ప్రజలు చెత్త ఎక్కడ వేయాలో తెలియక అల్లాడుతున్నారు. వివిధరకాల ప్రభుత్వ ఉద్యోగులు నివసిస్తున్న శాంతినగర్‌లో చెత్త సేకరణ చేపట్టక పోవడంతో వారి కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. ఉన్నతాధికారులైనా చర్యలు తీసుకొని మండలకేంద్రమైన కొలిమిగుండ్లలో ప్రజల చెత్త కష్టాలు తీర్చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## పారదర్శకంగా కేజీబీవీల్లో నియామకాలు

(మొదటి పేజీ తరువాయి ) : మొత్తం 100 మార్కులు ఉంటాయని వివరించారు. 634 మంది అభ్యర్థుల సర్టిఫికెట్స్ వెరిఫై చేస్తున్నామని నిన్నటి వరకు 400 సర్టిఫికెట్లు వెరిఫై చేయడం జరిగిందని అన్నారు. ఎవరైనా హాజరుకాకుండా మెరిట్ లిస్టులో వారి పేరు ఉంటే వారి సర్టిఫికెట్ల ధ్రువీకరణ చేసుకునే అవకాశం కల్పించామని అన్నారు, క్యాండిడేట్స్ ఎదురుగా సర్టిఫికెట్ల ధ్రువీకరణ చేయడం జరుగుతుందన్నారు. ఇది పూర్తిగా మెరిట్ బెస్ మీద చేయడం జరుగుతుందన్నారు. ఇందులో ఎవరి ఇన్వాల్వెమెంట్ ఉండదన్నారు. స్కిల్ టెస్ట్ కూడా కమిటీ ద్వారా అభ్యర్థులకు వివిధ అంశ్శాలలో ఎంత అవగాహన ఉన్నది అనే దానిపై మార్కులు వేయడం జరుగుతుందన్నారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కొరకు పది టీములు ఏర్పాటు చేశామని ప్రతి టీం లో ఒక ప్రధానోపాధ్యాయుడు, ఇద్దరు స్కూల్ అసిస్టెంట్లు ఒక సపోర్టింగ్ స్టాఫ్ సభ్యులుగా ఉంటారని అన్నారు. గతంలో కేజీబీవీలో పని చేసే వారికి కూడా అవకాశం కల్పిస్తున్నామని జాయింట్ కలెక్టర్ అన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించాలి

**హొళగుంద,జూన్ 22,ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు గురుప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు తహశీల్దార్ హుస్సేన్‌సాబ్‌కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా గురుప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించలేమంటూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలు కొనుక్కోవాలంటూ ఇంటర్ విద్యాశాఖ ఆదేశించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించకపోతే ఏ రకంగా చదువుకోవాలని వారు ప్రశ్నించారు. మా ప్రభుత్వం విద్యకు చాలా ప్రాధాన్యత ఇస్తుందని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం,మంత్రి బొత్స సత్యనారాయణ ఇంటర్మీడియట్ విద్యకు ప్రత్యేక నిధులు కేటాయించకపోగా విద్యార్థులు కట్టిన ఫీజుల ద్వారా కట్టిన ఇంటర్ విద్యామండలి నిధులు మొత్తం నాడు-నేడు పథకానికి దారి మళ్లించడం సిగ్గుచేటన్నారు. వెంటనే ప్రత్యేక నిధులు కేటాయించి విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించాలని లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## కస్తూరిబా విద్యాలయంలో సీట్లను పెంచాలి

**దేవనకొండ,జూన్ 22,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నందుసీట్లను పెంచి బాలికల విద్యాభివృద్ధికి తోడ్పడాలని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం నరసారావు,ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా నాయకులు దత్తు,చాంద్‌భాషాలు డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా గురువారం ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు మధుబాబు అధ్యక్షతన తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి మండల కేంద్రానికి వచ్చి చదువుకునే విద్యార్థినీల ఉన్నత చదువుల కోసం ఏర్పాటు చేసిన కస్తూరిబా పాఠశాల నందు పరిమిత సీట్లు ఉండడం వలన పేద విద్యార్థినీలు చదువుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పేద,బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను హాస్టల్ నందు వదిలి వలసలు వెళ్లడం జరుగుతుందని దీంతో మండల కేంద్రంలో సరైన హాస్టల్ వసతి లేక పోవడంతో విద్యార్థినీలు చదువుకు దూరం కావాల్సి వస్తుందన్నారు. అలాగే మండల కేంద్రంలో బాయ్స్ హాస్టల్ వసతిని ఏర్పాటు చేయాలన్నారు. విద్యారంగ సమస్యల పట్ల చిత్తశుద్ధితో అధికారులు పనిచేయాలని లేనిపక్షంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో సీట్ల పెంపు కోసం జిల్లా వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్,సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాలో 65మంది విద్యార్థినీలు ఎంపిక

**కర్నూలు రూరల్,జూన్ 22,ప్రభాతవార్త :** కర్నూలు నగరంలో కర్నూలు-గుంటూరు ప్రధాన రహదారిపై మారుతినగర్ నందు ఉన్న సెయింట్ జోసెఫ్ మహిళా డిగ్రీ కళాశాల నందు కనెక్ట్ బిజినెస్ సొల్యూషన్ వారిచే జాబ్ మేళా క్యూ కనెక్టివ్ బిజినెస్ సొల్యూషన్ వారి ఆద్వర్యంలో కళాశాల నందు జాబ్‌మేళా నిర్వహించగా 65మంది విద్యార్థినీలు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ రాజమ్మ,ప్రిన్సిపల్ నుసిపోలీను తెలిపారు.

## వైఎస్ఆర్ బీమా నగదు పంపిణీ

**మాలపల్లి(మంత్రాలయం), జూన్ 22,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాలపల్లి గ్రామానికి చెందిన హరిజన దుర్గప్ప అనారోగ్యంతో మృతి చెందాడు.మృతి చెందిన వ్యక్తి వైఎస్ఆర్ బీమా పథకంలో సభ్యుడయినందున వారి కుటుంబానికి ప్రభుత్వం రూ.లక్ష నగదు మంజూరు చేసింది.తక్షణ సహాయంలో భాగంగా దుర్గప్ప కుటు ంబ సభ్యులకు సర్పంచ్ సీతారామిరెడ్డి చేతుల మీదుగా రూ.10,000 నగదును గురువారం అందజేశారు.మిగిలిన నగదు కుటుంబ సభ్యుల ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందని సర్పంచ్ తెలిపారు.కాబట్టి అందరూ వైఎస్ఆర్ బీమా పథకంలో సభ్యులుగా నమోదు చేయించుకోవాలని సర్పంచ్ ప్రజలకు సూచించారు.

## బాలికల విద్యకు కృషి చేయండి

**మద్దికెర,జూన్ 22,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో కస్తూర్తిబా గాంధీ విద్యాలయం నందు సీట్లను పెంచి బాలిక విద్య అభివృద్ధికి తోడ్పడాలని మండల ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో మంగళవారం సీనియర్ అసిస్టెంట్ సునీతకి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్,మండల అధ్యక్షుడు అరుణ్ కుమార్‌లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి మండల కేంద్రానికి వచ్చి చదువుకునే విద్యార్థినీల ఉన్నత చదువుల కోసం ఏర్పాటు చేసిన కస్తూరిబా గాంధీ విద్యాలయం నందు పరిమిత సీట్లు ఉండడం వలన పేద విద్యార్థులు చదువుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పేద, బడుగు,బలహీన వర్గాల విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను హాస్టల్ నందు వదిలి వలసలు వెళ్లడం జరుగుతుందన్నారు. దీంతో మండల కేంద్రంలో సరైన హాస్టల్ వసతి లేకపోవడంతో పేద విద్యార్థులు చదువుకు దూరం కావాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం విద్యారంగ సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేసి విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ,వేణు,తిప్పన్న,రాజకుమార్,జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నాయకుల ఔదార్యం

**జూపాడుబంగ్లా,జూన్ 22,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జంగాలపేటలో గత మూడు రోజులుగా నీరు రాకపోవడంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి, రమేష్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల వైకాపా నాయకులు మరియు సోషెల్ మీడియా కో-కన్వీనర్ పరిగ సుంకన్న, మోతె రాముడు, కప్పర శివ, మహేష్‌లు ట్రాక్టర్లతో నీటిని జంగాలపేట వాసులకు ఇంటింటికి నీటిని సరఫరా చేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు.

## ఎరువులు, విత్తనాల దుకాణాలపై దాడులు

**-252 క్వింటాళ్లు రూ.12.50 లక్షలు విలువగల వరి విత్తనాలు సీజ్**

**నంద్యాల విద్య, జూన్ 22, ప్రభాతవార్త:** రైతుల సంక్షేమం కోసం ఖరీప్ సీజన్ ప్రారంభానికి ముందే నాణ్యమైన విత్తనాలు సరఫరా చేసేందుకు నంద్యాల జిల్లా కలెక్టరు డా.మనజీర్‌జిలాని సమూన్ ప్రతే ్యకమైన చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఖరీఫ్ సీజన్ ప్రారంబానికిముందే జిల్లా కలెక్టరు స్వయంగా అకస్మిక తనిఖీలు చేపట్టారు.దీంతో దుకాణా దారులలో ్ల అనేక లొసుగులు ఉన్నాయని గమనించిన కలెక్టరు సె ్పషల్ టీమ్‌లను ఏర్పాటుచేసి దాడులు నిర్వహించాలని అదేశించారు. దీంతో జిలా వ్యవసాయ అధికారి మోహన్‌రావు ఏర్పాటుచేసిన టాస ్కఫోర్స్ కమిటీ ద్వారా తనిఖీలను చేశారు. దీంతో నూరుశాతం విత్తన దుకాణాలు, విత్తశుద్ధి కేంద్రాల తనిఖీల్లో నంద్యాల జీవనియంత్రణ ప్రయోగశాల ఎడిఏ ఎన్ సుధాకర్, నంద్యాల వ్యవసాయ సంచాలకు డి రాజశేఖర్, వ్యవసాయ అధికారి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ప్రసాద్‌రావుల అధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. నంద్యాలలోని వెంకటేశ్వర సీడ్స్, గురుసాయి సీడ్స్, నాగ వేంకటేశ్వరసీడ్స్‌లో తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా విత్తన శుద్ధి కేంద్రమైన నాగ వెంకటేశ్వర సీడ్స్‌లో అనుమతులు లేని స్టాక్ రిజిష్టర్‌లో నమోదు కానీ 252 క్వింటాళ్ళ రూ.12.50 లక్షల విలువగల వరి విత్తనాలు సీజ్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి వ్యవసాయశాఖ అనుమతులు ఉన్న విత్తనాలు మాత్రమే అమ్మాలని, స్టాక్‌బోర్డు ప్రతిరోజు అప్‌డేట్ చేయాలని, విత్తనాలు కొన్న ప్రతిరైతుకు బిల్లు ఖచ్చితంగా ఇవ్వాలని తెలిపారు.ఏవరైనా అనుమతులు లేని విత్తనాలు విక్రయిస్తే విత్తన చట్టం-1966 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ఆదోనిటౌన్, జూన్22, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలోని ఆలూరు రోడ్డులో భీమిరెడ్డి కాలనీకి చెందిన మల్లికార్జున (46) అనే వ్యక్తి రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో బుధవారం రాత్రి మృతిచెందాడు. బంధువులు ట్రాఫిక్ పోలీసులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం రాత్రి మల్లికార్జున బేల్దారి పని ముగించుకుని నడుచుకుంటూ ఇంటికొస్తుండగా గుర్తు తెలియని బైకు వచ్చి ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలయ్యాడన్నారు. అతనిని వెంటనే చికిత్స నిమిత్తం ఆదోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందాడని తెలిపారు. మృతునికి భార్య రంగమ్మ, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె సంతానం. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

## 'నవోదయకు ఎంపికైన సాయి చైతన్య విద్యార్థులు'

**కొలిమిగుండ్ల, జూన్ 21, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కొలిమిగుండ్లలోని సాయిచైతన్య పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు నవోదయ పాఠశాలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు రామసుబ్బయ్య తెలిపారు. బుధవారం ప్రకటించిన నవోదయ పలితాల్లో సాయిచైతన్య విద్యార్థులు కీర్తిరెడ్డి, కె.గోపిక్రిష్ణ, జి.నాగచరణ్ విద్యార్థులు ఎంపికైనట్లు వెల్లడించారు. దీంతో ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘన వీడ్కోలు

**తుగ్గలి,జూన్ 22,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఆ పాఠశాల నూతన హెచ్‌ఎం విజయలక్ష్మి నేతృత్వంలో ఉపాధ్యాయ బృందం ఘనంగా వీడ్కోలు పలికారు. తుగ్గలి పాఠశాల నుండి హెచ్‌ఎం ఉమా పెరవలికి,గఫూర్ మదుమలకి,లోకేష్ చిట్యాలకి,చంద్రకళ పిమడకి,కనకదుర్గ కల్లూరుకి,అమరలత గనికి,విజయలక్ష్మి చక్రాలకి,విజయలక్ష్మి బస్తిపాడుకి,ఉమామహేశ్వరి ప్యాపిలికి బదిలీపై వెళ్లడం జరిగిందని ఆ పాఠశాల హెచ్‌ఎం విజయలక్ష్మి తెలిపారు. దీంతో వారికి శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందచేసి ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు సుధాకర్‌గౌడ్,వ్యాయామ ఉపాధ్యాయుడు చందునాయక్‌తో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటలో క్షేత్ర సందర్శన

**నందికొట్కూరు,జూన్ 22,ప్రభాతవార్త:** మండలంలోని అల్లూరు, మలా ్యల, శాతానకోట, మద్దిగట్ల గ్రామాలలోని మొక ్కజొన్న పంటను జిల్లా ఏరువాక కేంద్రం ప్రిన్సిపాల్ సైంటిసిట (సస్యరక్షణ) డా.ఏ.రామక్రిష్ణారావు, మండల వ్యవసాయశాఖ అధికారి పి.షేక్షావలి క్షేత్ర సంధర్శన చేశారు. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ఆశించి నష్టం కలుగజేస్తున్నట్లుగా గమనించి కత్తెర పురుగు నివారణకుగాను చేపట్టాల్సిన చర్యలు వివరించారు. లింగార్షక బుటటలను ఎకరానికి 10 చొప్పున అమర్చాలి, విత్తిన 25రోజు నుండి 40 రోజుల వరకు కత్తెర పురుగు లార్వాలను నివారించడానికి ఒక ఎకరాకు 5-20శాతం ఆకులు దెబ్బతింటే ఎమామేక్టిన్ బెంజోయేట్ 80 గ్రాములు, 20శాతం ఆకులు దెబ్బతింటే ఎకరానికి రైనాక్సిఫైర్ 100 మిలీ, స్పైనోటరామ్ 100 మి.లీ.పిచికారి చేయాలని పలు సూచనలు సలహాలు చేశారు.ఆర్.బి.కె. సిబ్బంది, విఏఏస్ తదితరులు పాల్గొన్నారు.

## ఫైర్ అనుమతులు లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**ఆదోని రూరల్,జూన్ 22,ప్రభాతవార్త :** ఫైర్ అనుమతులు లేని ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు భరత్‌కుమార్,శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో గురువారం స్థానిక అగ్నిమాపక శాఖ అధికారి మహబూబ్‌కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలలు ఫైర్ అనుమతులు తప్పనిసరిగా తీసుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నాగరాజు,గణేష్,ఉత్తేజ్,గౌస్,సాయి,వెంకటేష్,రాజు తదితరులున్నారు.

## హొలహర్వి ఎస్ఐగా భాధ్యతలు చేపట్టిన నాగేంద్ర

**హొలహర్వి,జూన్ 22,ప్రభాతవార్త :** హొలహర్వి ఎస్ఐగా నాగేంద్ర గురువారం భాధ్యతలు చేపట్టారు. గతంలో హొలహర్వి ఎస్ఐగా పనిచేస్తున్న విజయ్‌కుమార్ బదిలీపై నంద్యాల్య జిల్లా జలదుర్గం పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కర్నూలు విఆర్‌లో ఉన్న నాగేంద్రను హొలహర్వి ఎస్ఐగా జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారీ చేయడంతో నాగేంద్ర హొలహర్వి ఎస్ఐగా భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ గిడ్డయ్యగౌడ్,కానిస్టేబుళ్లు గోవర్ధన్,అశోక్,అయ్యస్వామి తదితరులున్నారు.

## మృతి చెందిన ఓటర్లను తొలగించాలి

**- రిటర్నింగ్ ఆఫీసర్ రమాదేవి**

**మంత్రాలయం,జూన్ 22,ప్రభాతవార్త:** బిఎల్‌ఓలు ఓటర్ల నమోదు చేసేటప్పుడు ఆయా గ్రామాల్లో మృతి చెందిన ఓటర్లను తప్పకుండా తొలగించాలని ఆర్‌ఓ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి అన్నారు.గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంత్రాలయం,కోసిగి మండలాల బిఎల్‌ఓలు,విఆర్‌ఓలతోప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్‌ఓ మాట్లాడుతూ ఓటర్ జబితా ప్రక్షాళన కోసం బిఎల్‌ఓలు తప్పకుండా ఇంటింటికీ తిరగాలని సూచాంచారు.నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఓటర్ జాబితాను పరిశీలించి ఫారం నంబర్ 6,7,8లను అప్డేట్ చేయాలన్నారు.పేర్లు తొలగించే ముందుఒకటికి రెండుసార్లు పరిశీలించాలన్నారు.బిఎల్‌ఓలు తప్పకుండా రిజిష్టర్ మెయింటేన్ చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్‌లు చంద్రశేఖర్,రుద్రగౌడు,ఎలక్షన్ డిటి శశిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి కరపత్రాలు విడుదల

**మద్దికెర,జూన్ 22,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో సాయినగర్ నందు సాయిబాబా దేవాలయంలో 23వ గురుపౌర్ణమి కరపత్రాలను గురువారం విడుదల చేశారు. ప్రతిఏటా ఎంతో అంగరంగ వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు నిర్వహిస్తామని సాయిబాబా భక్తి భజన సేవా సమితి సభ్యులు తెలిపారు. ఈ ఏడాది జూలై 3వ తేదీన గురుపౌర్ణమి వేడుకలు జరుగుతాయని అందులో భాగంగానే ముందుగా సాయిబాబా భక్తి భజన సేవా సమితి సభ్యులు బిక్షాటన ప్రారంభించారు. భక్తాదులు తమ శక్తానుసారం తమ ధాన్య,వస్తు, రూపేనా దేవునికి సమర్పించాలని వారు కోరారు.

## ప్రతి విద్యార్థి ఇష్టంతో చదవాలి..

**తుగ్గలి,జూన్ 22,ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి కష్టంతో కాకుండ ఇష్టంతో చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని వైసిపి సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తుగ్గలి మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం తుగ్గలి జిల్లా పరిషత్ పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని ఆ పాఠశాల హెచ్‌ఎం విజయలక్ష్మి ఆద్వర్యంలో నిర్వహించారు. హెచ్‌ఎం చేతుల మీదుగా గత ఏడాది 10వ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు మొదటి ఆణిముత్యం ఎం భాగ్యలక్ష్మి,2వ ఆణిముత్యం జి రాఘవి ప్రణీత,3వ ఆణిముత్యం ఎస్ తేజశ్రీలకు బహుమతులు,ప్రశంసపత్రాలు అందచేశారు. ఈ సందర్బంగా తుగ్గలి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులు ఉన్నతస్థానంలో నిలవాలంటే మానసిక ప్రశాంతతో ధైర్యంగా పరీక్షలను ఎదుర్కోవాలన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలను అన్ని సిలబస్‌లను చదివి పూర్తిగా అర్థం చేసుకుంటే పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించవచ్చునన్నారు. విద్యార్థులు స్మార్ట్ ఫోన్‌లకు మరియు సినిమాలకు దూరంగా ఉండి చదువుపై శ్రద్ద పెట్టాలన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తారన్నారు. 10వ తరగతి పరీక్షలు విద్యార్థుల జీవితాలకు కీలకమైన మలుపు అని మంచి ఫలితాలు సాధిస్తే ఉన్నత చదువులకు సులభం అవుతుందన్నారు.విద్యాకమిటీ చైర్మన్ మల్లికార్జున,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈకార్యాలయానికి గతంలో ఉన్న బోర్డు మాయం

**-అధికారి వ్యవహారిస్తున్న తీరు వివాదాస్పదం**

**నంద్యాల, జూన్ 22, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన నంద్యాలలో భూగర్భ గనుల శాఖ అధికారి వ్యవహరిస్తున ్న తీరు వివాదాస్పందంగా మారింది. క్రాంతినగర్ ప్రాంతంలో ఈకార్యాలయాన్ని నూతనంగా ప్రారంభించారు. ఈకార్యాలయంలోకి మీడియా ప్రతినిధులు వెళ్లాలంటే చెప్పులు విడిచి లోపలికి వెళ్లాలని మీడియా ప్రతినిధులకు ఎలాంటి సమాచారం ఇవ్వనని ఖరాఖండిగా చెప్పినట్లు సమాచారం. దీంతో ఆ కార్యాలయం నుంచి మీడియా ప్రతినిధులకు ఎలాంటి సమాచారం రాకపోవడం విశేషం. అయితే జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ మట్టి, ఇసుక, మాఫియాపై ఉక్కుపాదం మోపడంతో సెల్పీవిడియో తీసుకొని కలెక్టరు ఇచ్చిన అదేశాల మేరకు విడియోను విడుదల చేశారు. ఆ కార్యాలయంలో గతంలో బోర్డు ఉండేది. ప్రసుత్తం ఆ బోర్డు స్థానంలో ఖాళీగా ఉండడం ప్రజలకేవరికి ఈకార్యాలయం ఉన్నట్టు తెలియకపోవడమా అన్న అనుమానాలు వినిపిస్తున్నాయి. తిరిగి ఆ కార్యాలయాన్ని ప్రజలకు అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## దేశాభివృద్ధికోసం బిజెపి ప్రభుత్వం అహర్నిశలు కృషి

**కర్నూలు విద్య, జూన్ 22, ప్రభాతవార్త:**

కేంద్రంలో వున్న బిజెపి ప్రభుత్వం దేశాభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేస్తుందని ఎమ్మిగనూరు అసెంబ్లీ కన్వీనర్ మారహరిరెడ్డి పేర్కొన్నారు. కేంద్రంలో నరేంద్రమోడీ ప్రధానిగా పదవీస్వీకారం చేసి 9 సంవత ్సరాలు పూర్తిచేసుకున్న సందర ్బంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు, దేశ అభివృద్ధి కోసం తీసుకున్న అంశాలను ప్రజలకు తెలియజేయడానికి ఎమ్మిగనూరు అసెంబ్లీ కన్వీనర్ అధ్వర్యంలో ఈనెల 23వ తేది శుక్రవారం ఎమ్మిగనూరులోని తేరు బజారు నందు సాయంత్రం 4 గంటలకు మహాజన సంపర్క అభియాన్ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా బిజెపి అధ్యక్షులు రామస్వామి, అధ్యక్షతన జరుగు బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా కేంద్ర కమ్యూనికేషన్ ఐటి శాఖ మంత్రి శ్రీదేవ్ సిన్హా చౌహాన్, జాతీయ కార్యదర్శి రాష్ట్ర సహ ఇంచార్జీ సునీల్ ధియోధర్, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారన్నారు. జిల్లా నుంచి బిజెపి నాయకులు అభిమానులు పెద్దఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలన్నారు.

## నేడు హొలహర్వికి మంత్రి గుమ్మనూరు జయరాం రాక

**హొలహర్వి,జూన్ 22,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొలహర్వికి శుక్రవారం కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం వస్తున్నట్లు వైసిపి మండల కన్వీనర్ భీమప్పచౌదరి గురువారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని బాపురం,హొలహర్వి,మాచనూరు గ్రామాల్లో వాటర్‌షెడ్ కింద ఎంపికయ్యాయన్నారు. ఆ గ్రామాల్లోని రైతులకు సబ్సీడీ కింద మంజూరైన పంపుసెట్లు,స్ప్రే పంపులు తదితర వ్యవసాయ పరికరాలు పంపిణీ చేసేందుకు మంత్రి జయరాం వస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున మండలంలోని రైతులు,వైసిపి మండల నాయకులు,కార్యకర్తలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## హోంగార్డులకు మెడికల్ క్యాంపు

**పత్తికొండ,జూన్ 22,ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీరామ హాస్పిటల్ నందు సిఐ మురళీమోహన్ ఆద్వర్యంలో హోంగార్డులకు ఉచితంగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ చెరకు రాఘవేంద్ర జెమ్‌కేర్ కామినేని హాస్పిటల్ వారు అందరికి గుండె సంబంధిత టెస్టులు,షుగర్,బిపి,సిరం క్రియాటిన్ మొదలగు పరీక్షలు అన్ని కెజిఎన్ ల్యాబ్ వారు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్బంగా సిఐ మురళీమోహన్ మాట్లాడుతూ శ్రీరామ ఆసుపత్రి యాజమాన్యం గత కొంతకాలం నుండి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల వారి ఉన్నతమైన ఔదార్యాన్ని చాటుకుంటున్నారని ఇలాంటి టెస్టులు చేయించుకోవడం వల్ల ఆరోగ్య పరిస్థితి మెరుగు పరచుకుని వారి బృహత్యాన్ని బాగుపరుచుకునే వెసులుబాటు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్,నీలకంఠ,కాసీం,ప్రసాద్,క్రిష్ణ,శకుంతల,వసుందర,అఖీల తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లండి

**కర్నూలు రూరల్,జూన్ 22,ప్రభాతవార్త :** జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సచివాలయాల కన్వీనర్లు ఆర్ ఏసేపు,టి సురేష్,పంచాయతీ సెక్రటరీ పురుషోత్తంలు అన్నారు. గురువారం మండల పరిధిలోని గార్గేయపురం గ్రామంలో సచివాలయ ఉద్యోగులు,వాలంటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన భాద్యత వాలంటరీలపై ఉందన్నారు. జగనన్న సురక్ష అనే కార్యక్రమం గ్రామ సచివాలయాల్లో ఏ విధంగా నిర్వహించాలనేది వాలంటరీలకు తెలియజేశామన్నారు. నెలరోజుల పాటు జగనన్న సురక్ష కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ నెలరోజుల్లో వాలంటరీలు ప్రతి ఇంటికి వెళ్లి వారికి ఏఏ పథకాలు అందుతున్నాయి,ఏ పథకాలు అందడం లేదు అనేది తెలుసుకుని మండల స్థాయి అధికారులు సచివాలయంలో ఒకరోజు క్యాంపు నిర్వహిస్తారని ఆరోజు సచివాలయ పరిధిలో సమస్యలు ఉన్న ప్రతిఒక్కరిని అధికారుల దగ్గర తీసుకుని వచ్చి ఆ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు వాలంటరీలు వారికి సహాయం చేయాలని వారన్నారు. నెలరోజుల కార్యక్రమంలో సచివాలయాల ద్వారా కుల,ఆదాయ,జనన,మరణ,వివాహ,కుటుంబ సభ్యుడి దృవీకరణ తదితర సేవలు నెలరోజులు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. కావున ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గృహసారథులు,సచివాలయ కన్వినర్లు,సచివాలయ సిబ్బంది, వాలంటరీలు పాల్గొన్నారు.

## అదనంగా ఫీజు కట్టమనడం ఎంతవరకు న్యాయం

**ఆదోని రూరల్,జూన్ 22,ప్రభాతవార్త :** ఆర్ట్స్ కాలేజీలో కొంతమంది విద్యార్థుల నుండి ఒక లెక్చరర్ ఎగ్జామ్ ఫీజు చెల్లిస్తాను అని డబ్బులు తీసుకుని ఎగ్జామ్ ఫీజు కట్టలేదని అలాగే ఇంటర్ విద్యార్థులతో పూర్తి ఫీజు కట్టినా కూడా అదనంగా ఫీజు కట్టమని అనడం ఎంతవరకు న్యాయమని డిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ధణాపురం ఉదయ్,ఆర్‌పిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బాలులు ప్రశ్నించారు. గురువారం డిఎస్ఎఫ్,ఆర్‌పిఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలు ప్రిన్సిపల్ రూమ్ దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామాల నుంచి వస్తున్న విద్యార్థి ఇంటర్ ఫస్ట్ఇయర్ చదువుతున్నాడని మొదటి సంవత్సరం ఫీజు పూర్తిగా చెల్లించాడని ఆర్థిక పరిస్థితి సరిగా లేక టిసి ఇవ్వాలని ప్రిన్సిపల్‌ని అడిగితే మీరు అదనంగా రూ.2000వేల నుండి రూ.3వేలు చెల్లిస్తే టిసి ఇస్తామనడం ఎంతవరకు సమంజసమన్నారు. ఆ డబ్బే ఉంటే ఇంటర్ రెండో సంవత్సరం పూర్తి చేసేవాళ్లం కదా అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. కావున ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ప్రిన్సిపల్ మురళీమోహన్‌కు వినతిపత్రం అందచేశామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు సురేష్,మండల అధ్యక్షుడు హరి,ఆర్‌పిఎస్ నాయకులు గోవిందు,కృష్ణ,భార్గవ్ తదితరులున్నారు.

## ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

**కొత్తపల్లి,జూన్ 22,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం నంద్యాల జిల్లా వైద్యాధికారి డాక్టర్.వెంకటరమణ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా డి.ఎం.హెచ్.ఓ. రికార్డులను పరిశీలించారు. సీజినల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎన్.సి.డి.సి.డి. సర్వే త్వరగా పూర్తి చేయాలని, ఆరు వారాలలోపు గర్భిణీని గుర్తించి వారికి రక్త పరీక్షలు చేయించాలన్నారు. హైరిస్క్ ప్రెగ్నెన్సీ ఉంటే వారికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి కాన్పును హాస్పటల్ నందు జరిగేలా చర్యలు తీసుకోవాలని, పుట్టిన ప్రతి బిడ్డకు యూనివర్సల్ ఇమినేషన్ వ్యాక్సిన్ వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్.కాంతారావు, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్.వినోద్‌కుమార్, డా.దీపనాగవేణి, టీబి సూపర్‌వైజర్ కల్లూరి పెద్ద మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

## బూత్ కమిటీలను బలోపేతం చేయడానికి బిజెపి విస్తృత స్థాయిలో కమిటీలు ఏర్పాటు

**- కేంద్రమంత్రి చౌహాన్ జి**



**పత్తికొండ,జూన్ 22,ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా బూత్ కమిటీలను బలోపేతం చేయడానికి బిజెపి పార్టీ విస్తృత స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తుందని బిజెపి కేంద్రమంతి చౌహాన్ జి అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక సాయిబాబా దేవాలయం నందు బూత్ స్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి చౌహాన్ జి హాజరై బూత్ లెవెల్ కమిటీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సానుభూతిపరులు,పార్టీ అభిమానులు, కార్యకర్తలు,ప్రతి హిందూ మతంకు సంబంధించిన వర్గాలందరు కలిసి పార్టీని బలోపేతం చేసేందుకు నరేంద్రమోడీ నాయకత్వం బలపరిచేందుకు ఈ కమిటీలను నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకుడు డాక్టర్ పార్థసారథి, జిల్లా అధ్యక్షులు రామస్వామి, విట్టారమేష్, పురుషోత్తంరెడ్డి,నీలకంఠ,రంగాగౌడ్, బిజెపి సీనియర్ నాయకులు పూన మల్లికార్జున,దండి మల్లికార్జున,బ్రహ్మయ్య, సిసి రంగన్న తదితరులున్నారు.

## 'బాధ్యతలు స్వీకరించిన మండల వ్యవసాయ అధికారి'

**కొలిమిగుండ్ల, జూన్ 22, ప్రభాతవార్త :** కొలిమిగుండ్ల మండల నూతన వ్యవసాయ అధికారిగా బి.జ్యోతి గురువారం బాధ్యతలు స్వీకరించారు. రుద్రవరం ఏఒగా పని చేస్తున్న బి.జ్యోతిని కోవెలకుంట్ల టెక్నికల్ ఏఒగా ఉన్నతాధికారులు నియామకం చేపట్టారు. అనంతరం కొలిమిగుండ్ల ఏఒగా అదనపు బాధ్యతలను అప్పగించారు. దీంతో ఆమే గురువారం కొలిమిగుండ్ల మండల ఇంచార్జి ఏఒగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం గ్రామ వ్యవసాయ సహాయకులతో సమావేశం నిర ్వహించి, రైతులకు అందుబాటులో వుండాలని, ప్రభుత్వ పథకాలు వారికి చేరేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఇఒ నాగరాజు, గ్రామ వ్యవసాయ సహాయకులు సుబ్రమణ్యం, సందీప్, సుప్రియ, వనిత తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల పాఠశాలలపై వివక్షత ఎలా

**ఆలూరు,జూన్ 22,ప్రభాతవార్త :**




రాష్ట్ర ప్రభుత్వం గిరిజన గురుకుల పాఠశాలలకు నిధులు కేటాయించడంతో వివక్షత చూపుతుందని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైనా,మండల ఉపాధ్యక్షుడు గోవర్ధన్‌లు అన్నారు. గురువారం పట్టణంలో ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ ఆద్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ నందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై రెండువారాలు గడుస్తున్నప్పటికీ ఆలూరలోని గిరిజన గురుకుల బాలికల,ఆశ్రమ బాలుర పాఠశాలలు మాత్రం ప్రారంభానికి నోచుకోకపోవడం లేదని విమర్శించారు. ఏపి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మారుమూల ప్రాంతాల మరియు పట్టణ ప్రాంతాలలో ఉన్న గిరిజన ప్రజల యొక్క పిల్లల సంక్షేమం కోసం గిరిజన విద్యార్థులకు విద్యనందించి వారిని అభివృద్ధి చేసి సమాజంలో వారి ప్రాముఖ్యతను పెంచడానికి దోహదపడుతున్న గిరిజన ఆశ్రమ పాఠశాలలకు ప్రభుత్వం నిధులు కేటాయించడంలో వివక్షత చూపుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పాఠశాలలో చాలీచాలని వేతనాలతో వంటపని చేసే వర్కర్లకు పెండింగ్‌లో ఉన్న 18నెలల వేతనాలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో వంట చేసే వర్కర్లు విధులకు రావడం లేదన్నారు. పెండింగ్ వేతనాలు చెల్లించకపోతే వారి కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వలన విద్యార్థులకు భోజనాలకు ఇబ్బందికరంగా మారడంతో ఇప్పటివరకు గిరిజన గురుకుల బాలికల,ఆశ్రమ బాలుర పాఠశాలలు ప్రారంభానికి నోచుకోలేదన్నారు. కావున వెంటనే వంట చేసే వర్కర్లకు వేతనాలు చెల్లించి వారు విధులకు హాజరయ్యేలా చేసి పాఠశాలలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీలు సర్వసాధారణం..



**తుగ్గలి, జూన్ 22, ప్రభాతవార్త :** ఉద్యోగస్తుల బదిలీలు సర్వసాధారణమని ఉప్పర్లపల్లి సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ రామాంజనేయులు, ఎస్‌టి సెల్ మండల ఉపాధ్యక్షుడు భీమా నాయక్‌లు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని ఉప్పర్లపల్లి గ్రామ సచివాలయంలో పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ రవిను ఆ గ్రామ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ రామాంజనేయులు, ఎస్‌టి సెల్ మండల అధ్యక్షుడు భీమానాయక్‌లతో పాటు సచివాలయ సిబ్బందితో కలిసి ఘనంగా పూలమాల వేసి శాలువాలు కప్పి సన్మానించి సత్కరించారు. అలాగే మెమెంటోను అందచేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వెల్ఫేర్ అసిస్టెంట్ రవి ప్రజలకు అనేక రకాలుగా సేవలందించి బదిలీపై పులికొండకు వెళ్లడం బాధాకరమన్నారు. ఉద్యోగరీత్యా ఎక్కడికి వెళ్లినా ప్రజలకు మెరుగైన సేవలందించి ప్రజల మన్ననలను పొందాలని ఆకాంక్షించారు. అలాగే ఎస్‌టి సెల్ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రభుత్వ ఆశయం సిద్దించేలా అన్ని రకాల సేవలను సచివాలయాలలోనే ప్రజలకు అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను స్థాపించారన్నారు. దీంతో గ్రామసచివాలయ సిబ్బంది ప్రజలకు చిత్తశుద్దితో పనిచేయాలన్నారు. సమాజంలో ప్రజలకు సేవ చేసే అమూల్యమైన అవకాశం తమకు లభించిందని భావించి దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సచివాలయ సిబ్బంది తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే తాము ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఓ గోవిందప్ప, పంచాయతీ సెక్రటరీ రామాంజనేయులు, సచివాలయ పంచాయతీ సెక్రటరీ శీను, ఏఎన్ఎం మహిళా పోలీస్, వాలంటరీలు, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

## టిడిపిలో అగ్రవర్ణ ఆధిపత్యం తట్టుకోలేక వైసిపిలో చేరిన బొజ్జమ్మ

**– తెదేపా లీగల్ సెల్ నాయకుడు వీరన్ననాయుడు**



**ఆదోని, జూన్ 22, ప్రభాతవార్త :** టిడిపిలో కోట్ల, కెఈ కుటుంబాల అగ్రవర్ణ ఆధిపత్యం తట్టుకోలేక కప్పట్రాళ్ల బొజ్జమ్మ(సుశీల) వైసిపి పార్టీలో చేరిందని తెదేపా లీగల్ సెల్ నాయకుడు, తెలుగు రాష్ట్రాల బిసి, వాల్మీకి సంఘం నాయకులు వీరన్ననాయుడు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాయలసీమలో ఒకప్పుడు అజ్ఞానం, అమాయకత్వం, అనాగరికం ఉండేటువంటి పరిస్థితుల్లో రాయలసీమలో వాల్మీకులను వాడుకుని తెలుగుదేశం హయాంలో కప్పట్రాళ్ల వెంకటప్పనాయుడు ఒక మహారాజుగా వెలుగొందాడన్నారు. గతంలో వెంకటప్పనాయుడు పత్తికొండ నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్‌గా ఎమ్మెల్యేగా పోటీ చేస్తే వాల్మీకులు అండగా నిలిచారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో బొజ్జమ్మ కుటుంబం నాలుగు సార్లు ఎంపిపి, రెండుసార్లు జడ్‌పిటిసి, రెండుసార్లు సొసైటీ ఛైర్మన్ పదవులు అలంకరించి ప్రస్తుతం టిడిపి పార్టీపై బురదజల్లడం దుర్మార్గమన్నారు. కప్పట్రాళ్ల బొజ్జమ్మను తెలుగుదేశం పార్టీ నుండి ఆస్పరి మండల జడ్‌పిటిసిగా గెలిపించుకోవడానికి తాను క్రియాశీలకంగా పనిచేసినట్లు వీరన్ననాయుడు తెలిపారు. ఆధిపత్య కులాల కోసం పార్టీలు మారడం పిరికితనమన్నారు. 1982–83నుండి తెదేపా అంటేనే బిసిల పార్టీగా గుర్తింపు ఉందన్నారు. తెలుగుదేశం పార్టీలో పదవులు అనుభవించి వైసిపి పార్టీలో చేరడం సరైంది కాదన్నారు. కోట్ల, కెఈ కుటుంబాలతో విభేదాల కారణంగానే బొజ్జమ్మ పార్టీ మారిందన్నారు. మెజార్టీ వాల్మీకులు వెంకటప్పనాయుడును నమ్మినందుకు అప్పటి ఎమ్మెల్యే శేషిరెడ్డి తమ మేనమామలు ములుగుందం ఎర్రమీసాల నరసింహుడు, ఎర్రమీసాల పెద్దరంగన్నలను హత్య చేయించినట్లు పేర్కొన్నారు. ఈ హత్యలే కాక చక్రాల లక్ష్మన్నతో పాటు వందల హత్యలు శేషిరెడ్డి హయాంలో జరిగాయన్నారు. తెలుగుదేశం పార్టీ కచ్చితంగా వాల్మీకులను గుర్తిస్తుందన్నారు. పదవుల కోసం పార్టీలు మారడం సబబు కాదన్నారు. తెదేపా అధిష్టానం ఆదేశిస్తే 2024ఎన్నికల్లో ఆలూరు నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ నుండి తాను పోటీ చేయడానికి సిద్దంగా ఉన్నట్లు తెలిపారు.

## కస్తూరిబాలో.. ప్రతివిద్యార్థికి సీటు కల్పించాలి



**హొళగుంద, జూన్ 22, ప్రభాతవార్త :** కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థినికి సీటు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యుడు శ్రీరంగ, మండల కార్యదర్శి సతీష్‌కుమార్‌లు అన్నారు. గురువారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ హుసేన్‌సాబ్, ఆర్ఐ దినోజ్‌కుమార్‌లకు వినతిపత్రం అందచేశారు. వారు మాట్లాడుతూ హొళగుందలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నందు సీట్లను పెంచి బాలిక విద్య అభివృద్ధికి తోడ్పడాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి మండల కేంద్రానికి వచ్చి చదువుకునే విద్యార్థినీల ఉన్నత చదువుల కోసం ఏర్పాటు చేసిన కస్తూరిబా పాఠశాల నందు పరిమిత సీట్లు ఉండడం వలన పేద విద్యార్థినీలు చదువుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను హాస్టల్ నందు వదిలి వలసలు వెళ్లడం జరుగుతుందని దీంతో మండల కేంద్రంలో సరైన హాస్టల్ వసతి లేకపోవడంతో విద్యార్థినీలు చదువుకు దూరం కావాల్సి వస్తుందన్నారు. విద్యారంగ సమస్యల పట్ల చిత్తశుద్దితో అధికారులు పనిచేయాలన్నారు. లేనిపక్షంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో సీట్ల పెంపు కోసం జిల్లా వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు కాకి గాదిలింగ, నాయకులు భీమేష్, మల్లి, టిడిపి వరహాల మల్లి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల వెంటనే పరిష్కరించాలి



**ఆలూరు, జూన్ 22, ప్రభాతవార్త :** ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల వెంటనే పరిష్కరించాలని ఎస్‌టియు రాష్ట్ర నాయకులు బంటనహాల్ నాగరాజు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఎమ్మార్సీ కార్యాలయం వద్ద ఫ్యాప్టో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉపాధ్యాయులతో కలిసి వారు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా బంటనహాల్ నాగరాజు మాట్లాడుతూ 2019ఎన్నికల ముందు ప్రతి జనవరిలో డిఎస్‌సి ద్వారా ఉపాధ్యాయుల నియామకాలు చేస్తామని, అధికారంలోకి వచ్చిన వారంరోజుల్లోపు సిపిఎస్ రద్దు చేస్తామని, సకాలంలో డిఏలు, మెరుగైన పిఆర్‌సి ఇస్తామని హామీలు ఇచ్చిన రాష్ట్రంలో అధికారంలోకి వచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తయినా ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల విద్యారంగ సంస్కరణల పేరుతో 3,4,5తరగతులను ఒక కి.మీ ఉన్న పాఠశాలలోకి విలీనం చేశారని మండిపడ్డారు. కాంట్రిబ్యూషన్ లేని పాత పెన్షన్ విధానం కావాలని పోరాటం చేస్తుంటే ప్రభుత్వం కాంట్రిబ్యూషన్‌తో కూడిన జిపిఎస్‌ను ముందుకు తెచ్చి దేశానికి ఆదర్శమని గొప్పగా చెబుతుందన్నారు. ప్రభుత్వ నియామకాల ప్రక్రియలు ఆలస్యం కావడం వల్ల 2003డిఎస్‌సి ఉపాధ్యాయులు 2004సెప్టెంబరు తర్వాత నియామకం పొందారన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం వారికి పాత పెన్షన్ అమలు చేయకుండ కాలయాపన చేస్తున్నారన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులకు సకాలంలో డిఏలు ఇవ్వడం లేదన్నారు. 11వ పిఆర్‌సి కమిటీ రిపోర్టులు సైతం బయట పెట్టకుండ బలవంతంగా పిఆర్‌సిని అమలు చేశారన్నారు. విద్యారంగ సంస్కరణ పేరుతో పాఠశాలల కుదింపు, ఉపాధ్యాయుల సంఖ్య తగ్గింపు, భోదనేతర కార్యక్రమాల చుట్టూ ఉపాధ్యాయులను తిప్పడం, పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయులను కించపరచడం, రెగ్యులర్ విధానంలో కాక ఉత్తుత్తి ప్రమోషన్లు ఇవ్వడం వంటి విద్యవినాశకార చర్యలను వ్యతిరేకిస్తూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఈ సమస్యల పరిష్కారానికై 12 ఉపాధ్యాయ సంఘాలతో కూడిన ఉపాధ్యాయ సంఘాల సమైక్య(ఫ్యాప్టో) 5దశల పోరాట కార్యక్రమానికి పిలుపునిచ్చిందన్నారు. ఈ పోరాటంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సంఘాలు కలిసి రావాలన్నారు. పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వారు ఉపాధ్యాయుల పట్ల అనుసరిస్తున్న వైఖరిని నిరోధించాలని పాఠశాల వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్న జీఓఎంఎస్ నం 117ను వెంటనే రద్దు చేయాలని, పదోన్నతులను రెగ్యులర్ ప్రాతిపదికన ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, కాశీం, మురళీధర్, బసవరాజు, శంకరయ్య, వెంకటేశులు, బాబర్ భాషా, గాదిలింగ, వీరభద్ర స్వామి తదితరులున్నారు.

## పత్తిలో వచ్చే ఎర్రతెగులుతో రైతులు ఆందోళన చెందవద్దు

**:- కెవికె కోఆర్డినేట్స్ డాక్టర్ సుజాతమ్మ**



**దేవనకొండ, జూన్ 22, ప్రభాతవార్త** పత్తిలో వచ్చే ఎర్రతెగులుతో రైతులు ఎవ్వరు కూడా ఆందోళన చెందవద్దని కెవికె కోఆర్డినేట్స్ డాక్టర్ సుజాతమ్మ అన్నారు. గురువారం దేవనకొండలో కెవికె కోఆర్డినేట్స్ డాక్టర్ సుజాతమ్మ పత్తి పంటలలో ఎర్రతెగులు సోకిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మే నెలలో వేసిన పంటలు అధిక ఉష్ణోగ్రత వల్ల భూమి నుండి పోషకాలు వంటి నత్రజని, భాస్వరం, పొటాషియం తీసుకోవడంలో ఆటంకం కలిగి ఆకులు ఎర్రగా మారుతున్నాయన్నారు. రైతులు ఎవరు కూడా ఆందోళన చెందకుండ పంటలను తీసివేయకుండ ఉండాలని కోరారు. ఈ ఎర్రతెగులు నుండి పంటను కాపాడుకోవడానికి 19-19-19 లేదా 14-0-35ను గ్రాము 1లీటరు నీటిని కలుపుకుని మొక్కలు బాగా తడిచేటట్టు పిచికారి చేసుకోవాలన్నారు. మరలా 5రోజుల తర్వాత ఫార్ములేషన్ 4 లేదా 6,5గ్రా 1లీటరు నీటికి కలుపుకుని పిచికారి చేసుకోవాలన్నారు. అలాగే బోర్లు, బావులు కింద సాగు చేసిన పత్తి పంటలో వడలు తెగులు ఆశించడం గమనించడమైందని దీని నివారణకు కాపు కాపర్ ఆక్సిక్లోరైడ్ 3గ్రా 1లీటరు నీటిని కలుపుకుని మొక్కల మొదల దగ్గర వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి సురేష్‌బాబు, డిఆర్‌సిఏడిఏ వెంకటేశ్వర్లు, డిఆర్‌సి ఏఓలు మధుమతి, శశిధర, ఏఈఓలు యోగేంద్ర, రంగన్న, విఏఏలు మల్లికార్జున, రంగాచారి, రైతులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం



**హాలహర్వి, జూన్ 22, ప్రభాతవార్త :** సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎంపిడిఓ ఆంటోని, తహశీల్దార్ మల్లికార్జున స్వామిలు అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు, విఆర్‌ఓలు, పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు సకాలంలో అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు మంజూరయ్యేలా సచివాలయ ఉద్యోగులు చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. అంతేకాకుండ ఆయా గ్రామాల్లోని సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి తిరిగి అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందతున్నాయా..లేదా..అన్న సమాచారంపై సర్వే నిర్వహించాలని ఆదేశించారు. అంతేకాకుండ జగనన్న సురక్ష కార్యక్రమం కింద అర్హులైన వారికి కుల, ఆదాయ ధృవీకరణ, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ తదితర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి వారికి సకాలంలో పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని గ్రామాల్లో జగనన్నసురక్ష కార్యక్రమంపై సర్వే నిర్వహించడం జరుగుతుందని కావున ప్రతి సచివాలయ ఉద్యోగి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి మల్లికార్జున, డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మి, ఆయా గ్రామాల విఆర్‌ఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొనా న్నరు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



**నందికొట్కూరు, జూన్ 22, ప్రభాతవార్త:** పట్టణంలోని పగిద్యాల రోడ్డు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి నగర్‌లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పంధన లభించింధి. గురువారం 24వ వార్డు కౌన్సిలర్ పి.చాంద్‌బాష ఆధ్వర్యంలో శాంతిరామ్ లేజర్ కంటి వైద్యశాల వారు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. కంటి వైద్యులు పరీక్షలు అనంతరం అవసరమైన వారికి ఆపరేషన్ కొరకు రావాలని, ప్రస్తుతం వారి అవసరాన్ని చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది, స్తానిక వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## సాగు, తాగునీరు, విద్యా, వైద్యం సమస్యలు పరిష్కరించాలి



**ఆదోని రూరల్, జూన్ 22, ప్రభాతవార్త :** సాగు, తాగునీరు, విద్యా, వైద్యం ఉపాధి వలసలు తదితర సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి రామాంజనేయులు, పిఎస్ రాధాకృష్ణలు విమర్శించారు. జిల్లా సమగ్ర అభివృద్ది చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో జూలైలో జరిగే పాదయాత్రలు జయప్రదం చేయాలని గురువారం మండలంలోని పాండవగల్లు పాతూరు ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర ఆదోని, కోసిగి, కౌతాళం, పెద్దకడుబూరు మండలాల సిపిఎం కార్యకర్తల రాజకీయ శిక్షణ తరగతులు రెండోరోజు సీనియర్ నాయకులు మల్లయ్య అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టు లేక సాగు, తాగునీరు లేక రైతాంగం వర్షాలపై ఆధారపడి పంటలు పండించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. 2019లో మంజూరైన ఆర్‌డిఎస్, వేదావతి ప్రాజెక్టుల నిర్మాణం వైసిపి ప్రభుత్వం హయాంలో నేటికి చేపట్టకపోవడం దారుణమని విమర్శించారు. ఈ ప్రాంతంలో చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కూడా ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఇక్కడ సాగునీరు లేకపోవడంతో వ్యవసాయ కూలీలు వలసలు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి వలసల నివారణ చర్యలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదోని, పెద్దకడుబూరు సిపిఎం మండల కార్యదర్శు కె లింగన్న, తిక్కన్న, కోసిగి, కౌతాళం మండల కన్వీనర్లు కె రాముడు, ఎం ఈరన్న, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఒలంపిక్ దినోత్సవం సందర్భంగా పైకే రన్



**కల్లూరు, జూన్ 22, ప్రభాతవార్త:** ఒలంపిక్ దినోత్సవం సందర్భంగా పైకే రన్‌లో కల్లూరు మండలం లోని కృష్ణానగర్ నుండి అవుట్‌డోర్ స్టేడియం వరకు 5 కిలోమీటర్ల రన్నింగ్‌లో కాంతారెడ్డి అబ్రహం, కల్లూరు ఎంఇఓ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంఇఓ ఒలంపిక్ జ్యోతిని వెలిగించి మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఉదయం లేవగానే మార్నింగ్ ఎక్సర్‌సైజ్ యోగ రన్నింగ్ పండుగ చేసే అందరు ఆరోగ్యంగా ఉంటారని తెలుపుతూ ఒలంపిక్ జ్యోతిని వెలిగించి జెండా ఊపి ప్రారంభించారు. ఒలంపిక్ క్రీడలు పొరుగు దేశాల మధ్య ఐక్యతను స్నేహ సంబంధాలను పెంచుతాయని ఎంఇఓ శ్రీనివాసులు తెలిపారు.

## కౌలు రైతులు తప్పక కౌలు పత్రాలు పొందాలి - ఎంఏవో

**బేతంచెర్ల, జూన్22, ప్రభాతవార్త:** ఖరీఫ్ సీజన్‌లో కౌలుకు సాగుచేసుకునే రైతులు తప్పనిసరిగా కౌలుదారు పత్రాలను తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి జి.కిరణ్‌కుమార్ గురువారం కోరారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో భూమిని కౌలుకు తీసుకుని సాగుచేస్తున్న రైతులు భూమి యజమాని ఆధార్‌కార్డు, పట్టాదారుపాసు పుస్తకం జిరాక్స్ కాపీలతోపాటు కౌలుదారు ఆధార్‌కార్డుతో రైతుభరోసా కేంద్రాలకు వెళ్లి కౌలుదారుపత్రాలను పొందాలని ఆయన కోరారు. కౌలుదారు పత్రాల ద్వారా పంట రుణం, పంటబీమా, నష్టపరిహారంతోపాటు పండించిన పంటను మద్దతు ధరలతో కొనుగోలు చేసేందుకు అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. కనుక ఈ విషయాన్ని కౌలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ప్రస్తుత సర్వీసులో ఉన్న డిఎస్సీ- 2008, 1998 ఎంటిఎస్ ఉపాధ్యాయులు కౌన్సిలింగ్‌కు హాజరు

**కర్నూలు విద్య, జూన్ 22, ప్రభాతవార్త:** పాఠశాల విద్య ఆంధ్రప్రదేశ్ అమరావతి వారి అదేశాల మేరకు డిఎస్సీ–2008, ఎంటిఎస్ ఉపాధ్యాయులుగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో నియమించబడిన ఎంటిఎస్ (ఎస్జీటి) ఉపాధ్యాయులకు, డిఎస్సీ–1998 ఎంటిఎస్ (ఎస్జీటి) ఉపాధ్యాయులకు కమిషనరు, పాఠశాల విద్య, ఆంధ్రప్రదేశ్ అమరావతి వారి అదేశాల మేరకు కౌన్సిలింగ్ మాంటిస్సోరి హైస్కూల్ ఏ క్యాంపు కర్నూలు నందు ఉదయం 10 గంటల నుంచి కౌన్సిలింగ్ జరపబడునని తెలిపారు. డిఎస్సీ–2008 23–06–2023న, డిఎస్సీ–1998 24–06–2023న మాంటిసోరి హైస్కూల్ ఎ క్యాంపు నందు కౌన్సిల్ హాజరుకు ఎంఇఓ ధృవీకరించిన సర్వీస్ సర్టిఫికెట్‌తో హాజరుకావాల్సిందిగా కోరారు.

## నకిలీ పాస్పోర్ట్ జిప్సం సీజ్



**కోవెలకుంట్ల, జూన్ 22, ప్రభాతవార్త :** ఖరీజ్ సీజ్ అరంభము కావడముతో రైతులను నట్టేట ముంచడానికి క్రిమిసంహారిక రసాయక ఎరువలు కంపెనీలు డాలు కత్తి నూరుకుని సిద్దంగా ఉన్నాయి. అచ్చము ఒర్జనల్ కంపెనీలా పోలిన నకిలీ ఎరువులను రైతుకలు అమ్మి సోమ్ము చేసుకోవడానికి ఏకంగా రైతుల ఇళ్ల వద్దకే మా ఎరువులంటూ ముందుకు వచ్చి నకిలీలను అట్టకట్ట జూడగా రైతులు మేలుకుని 270 బస్తాలను వ్యవసాయ అదికారులకు చూపించి సీజ్ చేయించిన సంఘన పెద్దకొపెర్ల గ్రామంలో గురువారము చోటు చేసుకుంది. వివరాలోకి వెల్లి కోవెలకుంట్ల మండలంలోని పెద్దకొపెర్ల గ్రామానికి జేవిపిఅండ్ సన్స్ టుటిక్రేన్ నుంచి 270 పాస్పోజిప్సం ఎరువులు పెద్దకొపెర్లకు దిగుమతి కావడము జరిగింది. ఇవి తమిల నాడు చెందినవిగా గుర్తించారు. ఈ విషయాన్ని కోవెలకుంట్ల వ్యవసాయ అదికారి దృష్టికి తీసుకురావడముతో అయన అక్కడకు చేరుకుని ఎరువుల బస్తాలను పరివీలించారు. అయితే ఈ బస్తాలపై పోషకాలా శాతము గాని, ఎమ్మార్పిగాని తయారి తదితర వివరాలు బస్తాలపై ఎక్కడ కనిపించక పోవడముతో తాత్కాలికంగా వాటిని నకిలీవిగా గుర్తించి సీజ్ చేశారు. వీటిని సుపరోజ్ ఇల్లోజిల సేల్సగా పరిగనించి సజ్ చేశామని ఎఓ చెప్పారు. తదుపరి చర్యల కోసం జిల్లా ఉన్నతాదికారులకు నివేదిక పంపామని చెప్పారు. అలాగే రైతులు గ్రామాల్లో అమ్మే ఉత్పతుత్లను ఎలాంటి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదని అలాగే గ్రామల్లో అమ్మెవారి వివరానలు వెంటనే సచివాలయమునకు, రైతు భరోసా కేంద్రాలకు గానా వ్యవసాయ అదికారులకు గాని సమాచారము అందించాలని కోరారు.

## 26 నుండి ఓపెన్ స్కూల్ పరీక్షలు



**బేతంచెర్ల, జూన్22, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించే ఓపెన్ స్కూల్ సప్లమెంటరీ పదవ తరగతి, ఇంటర్మీడియేట్ పరీక్షలు ఈనెల 26వ తేది నుంచి జూలై 4వ తేది వరకు నిర్వహించనున్నట్లు భాగ్యోదయ హైస్కూల్ చైర్మన్ కానాల నాగలక్ష్మిదేవి గురువారం తెలిపారు. జిల్లా కేంద్రమైన నంద్యాల నందు ఆయా పరీక్షా కేంద్రాల్లో 26వ తేది ఉదయం 9గంటల నుండి 12గంటల వరకు పరీక్షలు కొనసాగుతాయని తెలిపారు. పరీక్షలు రాస్తున్న అభ్యర్థులు పాఠశాల పనివేళల్లో వివరాల కోసం సంప్రదించాలని ఆమె కోరారు.

## దివ్యాంగులను కించపరిచే వారిపై చర్యలు తీసుకోవాలి



**నంద్యాల టెక్కె, జూన్ 22, ప్రభాతవార్త:** దివ్యాంగులను కించపరిచేవారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ విహెచ్‌పిఎస్ నాయకులు వన్‌టౌన్ సిఐ రామకృష్ణకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా డిజెబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (విహెచ్‌పిఎస్) అధ్యక్షులు మస్తాన్‌వలి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల హక్కుల చట్టం 2016 పకడ్బందిగా అమలుచేయాలని కోరారు. దివ్యాంగులను బంధువులు, సమాజంలో ఇతర వర్గాల వారు చిన్నచూపు చూడడం కించపరిచేవిధంగా వ్యవహారించడం వికలత్వాన్ని ఎత్తిచూపిస్తు అవమానపరచడం వంటి చర్యలకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సమస్యలపై సిఐ స్పందిస్తు దివ్యాంగుల సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే తప్పక పరిష్కరిస్తానని హామి ఇచ్చినట్లు మస్తాన్‌వలి తెలిపారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ ఏపీ ఉపాధ్యక్షులు కిరణ్‌కుమార్, సహాయ కార్యదర్శి సాంబవరపు ఎల్లయ్య, సభ్యులు బాష తదితరులు పాల్గొన్నారు.

## నవరత్నాలతోనే పేదలందరికి అర్థిక భరోసా



**నందవరం, జూన్ 22, ప్రభాతవార్త:** నవరత్నాలతోనే పేద ప్రజలందరికి సిఎం వైయస్ జగన్ అర్థిక భరోసా కల్పించారని ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి తనయుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని జగ్గాపురం గ్రామంలో గురువారం ఆయన గడప గడపకు మనప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎర్రకోట జగన్ గడప గడపకు తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల లబ్దిదారులకు బుక్‌లెట్లు అందించారు. మరోమారు ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని జగన్ ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ శివారెడ్డి గౌడ్, ముగతి సర్పంచ్ విరుపాక్షిరెడ్డి, మండల పరిషత్ అధికారి దశరథరామయ్య, మండల విస్తీర్ణ అధికారి ఈశ్వరయ్య, ఉపాధి ఏపిఓ శ్రీనివాసులు, వెలుగు ఎపిఎం వీరన్న, వ్యవసాయ ఏఇఓ సురేంద్ర గౌడ్, పంచాయితీ సెక్రెటరీ సుజాత, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ వెంకటరాముడు, ఎంపిటిసి హనుమంతమ్మ, హాలహర్వి తిమ్మప్ప, గ్రామ వైసీపీ నాయకులు రమేష్‌గౌడ్, ఎల్లా గౌడ్, డీలర్ బంగారి, నరహరిరెడ్డి, ఎర్రన్న, నరసరాజు, కోతిరప్ప, నాగేష్, కొత్తూరు వుశేన్ పాల్గొన్నారు.

## బిజెపి మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడాలి



**ఆస్పరి, జూన్ 22, ప్రభాతవార్త :** దేశంలో బిజెపి మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్దం కావాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజిబాబు అన్నారు. గురువారం నారాయణ పబ్లిక్ స్కూల్ నందు ఆస్పరి, దేవనకొండ మండలాల పార్టీ సభ్యులకు క్లాసులు సిపిఎం మండల కార్యదర్శి హనుమంతు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతతత్వం వివిధ రకాల తరగతులపై అనేక అంశంపై పార్టీ సభ్యులకు భోధించారన్నారు. ఒకే దేశం, ఒకే బాష పేరుతో దేశంలో బిజెపి మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ లౌకికవాదాన్ని నాశనం చేస్తున్నారన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలపై భారాలు పెంచారని, పెట్టుబడుదారులకు ఊడిగం చేసే విధానాలను అవలంభిస్తున్నారన్నారు. రాష్ట్రంలో వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు కేంద్రంలోని బిజెపికి మద్దతు తెలుపుతూ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు. దీనిని ప్రజలు గమనించి రాబోయే ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేకవిధానాలపై రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు బాలకృష్ణ, రైతుసంఘం మండల అధ్యక్షులు రంగస్వామి, రామాంజనేయులు, మల్లేష్, మధు, రవి, సీనియర్ నాయకులు రామాంజనేయులు, మానిక్యప్ప, నరసింహులు, రంగప్ప, ఈరన్న, మహానంది, దేవనకొండ సిపిఎం నాయకులు సూరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్ద ఎత్తున అనుమతి లేని విత్తనాలు సీజ్



**మాలవల్లి(మంత్రాలయం), జూన్ 22, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలో అనుమతి లేని పత్తి విత్తనాలు విక్రయిస్తున్న దుకాణాదారులపై కఠిన చర్యలు తప్పవని మండల ఏఓ జీరా గణేష్ అన్నారు. గురువారం మండల పరిధిలోని మాలవల్లి, చిలకలడోణ గ్రామాల్లో ఉన్న డీలర్ల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ ముఖ్యంగా మాలపల్లి గ్రామంలో ఉన్న ఉరుకుంద ఈరన్న ట్రేడర్స్, వైభవ్ ట్రేడర్స్ చిలకలడోణ గ్రామంలో ఉన్న శ్రీ రాఘవేంద్ర ఫర్టిలైజర్స్ దుకాణాలలో అనుమతి లేని విత్తనాలు విక్రయిస్తున్నట్లు రాబడిన సమాచారం మేరకు దుకాణాలను తనిఖీ చేసినట్లుచెప్పారు. మాలపల్లి ఉరుకుంద ఈరన్న ట్రేడర్స్‌లో రూ.97,280, విలువగల విత్తనాలు, వైభవ్ ట్రేడర్స్‌లో రూ.1,26,000 అనుమతి లేని విత్తనాలు అదేవిధంగా చిలకలడోణ గ్రామంలో ఉన్న శ్రీ రాఘవేంద్ర ఫర్టిలైజర్ దుకాణంలో రూ.98,600 విలువ చేసే విత్తనాలను సీజ్ చేసినట్లు వెల్లడించారు. మొత్తంరూ.3,21,880 అనుమతి లేని విత్తనాలను విక్రయించకుండా నిలుపుదల చేసినట్లు పేర్కొన్నారు. మాలపల్లి గ్రామంలోని దుకాణా దారులకు గతంలోనే హెచ్చరించినట్లు స్పష్టం చేశారు. అయితే అధికారుల అదేశాలు పట్టించుకోకుండా విత్తనాలు విక్రయిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

## పత్తి పంటలను పరిశీలించిన కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు



**గోనెగండ్ల జూన్ 22 ప్రభాతవార్త :** ఎండ వేడిమికి పత్తి పంటకు ఎర్ర తెగులు సోకుతుందని తెలుసుకున్న కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు సుజాతమ్మ, ఎమ్మిగనూరు ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ గురువారం గోనెగండ్ల, గంజహళ్లి గ్రామాల్లో పర్యటించి పత్తి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే నెలలో వేసిన పంట అధిక వేడిమి కారణంగా భూమి నుంచి పోషకాలైనటువంటి నత్రజని, భాస్వరం, పోటాష్ లేక పోవడంతో ఆకులు ఎర్రగా మారిపోయాయని అన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎర్రతెగులు నుంచి పంటను కాపాడుకోవడం కోసం 19.19.19 లేదా 14.0.35 లను ఐదు గ్రాములు ఒక లీటర్ నీటిలో కలుపుకొని మొక్కలకు పిచికారి చేయాలన్నారు. ఐదు రోజుల తరువాత ఫార్మలేషన్ 4లేదా ఫార్మలేషన్ 6లను ఐదు గ్రాములను ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. పత్తి పంటలో వడల తెగులు నివారణ కోసం కాపర్ ఆక్సిక్లోరైడ్ 3గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. ఏవోలు హేమలత, మధుమతి, వెంకటేశ్వర్లు, శశిధర్, వీఏఏలు మహేంద్ర, షఫి, జావేద్, చైతన్య, రాజ్యలక్ష్మి రైతులు పాల్గొన్నారు.

## ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోండి



**చాగలమర్రి, జూన్22, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమీపంలో 4వ సచివాలయం గురువారం నూతన ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఆధార్ కేంద్రాన్ని ఎంపిడివో మహబూబ్ దౌలా, ఇన్‌చార్జ్ ఈవోఆర్డీ సుదర్శన్‌రావులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ స్తానిక సచివాలయంలో కార్యాలయ పనివేళల్లో ఆధార్‌సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. కొత్త ఆధార్ కార్డులు, ఆధార్‌కార్డులో పేర్ల మార్పులు, చేర్పులు తదితర సేవలకై ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి మనోజ్, డీఏ కిరణ్, జీఎంఎస్ఏ శ్రీలక్ష్మి తదితరులు ఉన్నారు.

## ప్రకృతి వ్యవసాయం పై అవగాహన సదస్సు



**అవుకు, జూన్22, ప్రభాతవార్త:** ప్రకృతి వ్యవసాయ విభాగ జిల్లా ప్రాజెక్టు అధికారి జి.నరేంద్రారెడ్డి అవుకు మండలంలోని సింగనపల్లె గ్రామాన్ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం పై రైతులకు మరియు సిబ్బందికి ఖరీఫ్ సీజన్‌లో వేయబోయే పంటలు వరి, మొక్కజొన్న, మిరప పంటల పై అవగాహన కల్పించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గ్రామంలో అందుబాటులో ఉంటూ తమ సొంత పొలాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తూ ఇతర రైతులకు కూడా ప్రకృతి వ్యవసాయం చేసే విధంగా అవగాహన మరియు శిక్షణ కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వి.అబ్దుల్‌హక్, వీహెచ్‌ఏ బాషా, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# పెట్రేగిపోతున్న సైబర్‌గాళ్లు

## -కొత్తకొత్త పద్ధతుల్లో దోపిడి - ఏమారితే బ్యాంకుఖాతా జీరోనే

**నంద్యాల క్రైం, జూన్ 22, ప్రభాతవార్త:** అనేక మంది తాము తిని తినకా కష్టపడి సంపాదించిన డబ్బుల్లో కొంత మొత్తాన్ని పొదుపు చేసి బ్యాంకుల్లో దాచుకుంటున్నారు. ఏదైనా కష్టం వచ్చినప్పుడు ఆ డబ్బు ఉపయోగపడు తుందన్న ఆశతో బ్యాంకుల్లో డబ్బులను జమ చేస్తే సైబర్ నేరగాళ్ల మాత్రం ఏమాత్రం కష్టపడకుండా టెక్నాలజీ సాయంతో ఖాతాల్లోని మొత్తాలను కొల్లగొడుతుండడంతో నూతన సాంకేతిక విధానం ప్రజలకు మేలు చేకూర్చాల్సింది పోయి శాపంగా మారింది. రానురాను సైబర్ నేరగాళ్ల నూతన సాంకేతిక విధానంతో పెట్రేగిపోయి బ్యాంకు ఖాతాల్లోని మొత్తాలను ఖాళీ చేస్తున్నారు. బ్యాంకులు ఎన్ని భద్రతా చర్యలు చేపట్టినప్పటికి, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నప్పటికి దోపిడిలు మాత్రం ఆగడం లేదు. గతంలో ఓటీపీల ద్వారా ఖాతాల్లో మొత్తాలను కొల్లగొట్టేవారు వీటిపై ప్రజలకు అవగాహన ఏర్పడడంతో వాట్సాప్ లింకుల ద్వారా, ఆధార్ ముద్రల ద్వారా కొత్తకొత్త పద్ధతుల్లో బ్యాంకు ఖాతాల్లోని మొత్తాలను ఖాతాదారులకు తెలియకుండానే నొక్కేస్తున్నారు. విషయం తెలిసిన బాధితులు గగ్గోలు పెడుతూ బ్యాంకులకు వెళ్లి ఫిర్యాదు చేస్తే పోలీసుస్టేషన్లల్లో ఫిర్యాదు చేయాలని చెబుతున్నారు. మరికొంతమంది బ్యాంకుల చుట్టూ, పోలీసుస్టేషన్ల చుట్టూ తిరగలేక వదిలేస్తున్నారు. ఇలా వెలుగులోకి రాని కేసులు ఎన్నో ఉన్నాయి కొన్ని కేసులు మాత్రమే వెలుగులోకి వస్తున్నాయి. రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, సచివాలయాలు, రేషన్ పంపిణీ వంటి చోట అనేక మంది ఆధార్ వేలిముద్రలు వేస్తున్నారు. ఇందుకు సంబంధించి నంద్యాల పట్టణం జ్ఞానాపురం ప్రాంతంలో నివాసం ఉంటున్న ఓ మహిళ ఖాతా నుండి రూ.45వేల వరకు సైబర్ నేరగాల్లు కొల్లగొట్టారు. నేరగాళ్ల మహిళా ఖాతా నుండి ఏప్రిల్ 28న రూ.10వేలు, మే 1న రూ.10వేలు, మే 8న రూ.10వేలు, రూ.2వేలు మే9న రూ.10వేలు, మే10న రూ.3వేలు డ్రా చేశారు. వీరు నిరక్ష్యరాసులు కావడంతో నగదు ఉపసంహారణ సమాచారం ఫోనుకు వచ్చినప్పటికి చూసుకోలేకపోయారు. జూన్ 5న ఆ మహిళ ఖాతాలో రూ.5500లు రైతుభరోసా మొత్తం పడగా మహిళ కుమారుడు ఈనెల 16వ తేదిన ఏటీఎంకు వెళ్లి బ్యాలెన్స్ చెక్ చేయగా తల్లి ఖాతాలో కేవలం రూ.5500లు మాత్రమే ఉండడంతో మిగతా డబ్బు లేకపోవడంతో విస్తుపోయాడు. దీంతో వీరు సంబంధిత బ్యాంకుకు వెళ్లి ఫిర్యాదు చేయగా పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయమని తెలిపారు. ఈవిషయంపై మహిళను ప్రశ్నించగా తాను కేవలం రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయంలోను, సచివాలయంలో మాత్రమే వేలిముద్రలు వేశానని తెలిపారు. మనం ఇక్కడ వేసే వేలిముద్రలు నేరగాళ్లకు చేరుతున్నాయంటే స్థానికుల హస్తం ఏమైనా ఉందా అన్న అనుమానం ఉందని బాధితుల తరుపు బంధువులు పేర్కొంటున్నారు. ఇలా సైబర్ నేరగాళ్ల ఖాతాదారుల ఖాతాల్లోని మొత్తాలను సులభంగా దోచుకుంటూ ఉండడంతో బ్యాంకుల్లో డబ్బులు దాచుకోవాలంటానే ప్రజలు భయపడుతున్నారు.

## అవగాహన లేని ఆరోపణలు చేయొద్దు క్రిష్ణమ్మా..

**- వెల్లాల మధుసూదనశర్మ, గోపాల్‌రెడ్డి**



**ఆదోనిటౌన్, జూన్22, ప్రభాతవార్త ;** ఆదోనిలో మూతబడిన ఎయిడెడ్ స్కూళ్లపైన అవగాహన లేకుండా గుడిసె క్రిష్ణమ్మ, కొంతమంది టీడీపీ నాయకులు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, ఆలోచించి మాట్లాడాలని వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి వెల్లాల మధుసూదనశర్మ, వైసీపీ సీనియర్ నాయకులు ఎస్.గోపాల్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు గురువారం వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మదధుసూదనశర్మ మాట్లాడుతూ ఎయిడెడ్ స్కూల్స్ మూతబడిన విషయంలో నిజానిజాలు తెలుసుకోకుండా మా నాయకుడు ఆదోని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డిపైన గుడిసె క్రిష్ణమ్మ అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. ఎయిడెడ్ స్కూళ్లలో మొదటి నుంచి టీచర్ల నియామకం స్కూళ్ యాజమాన్యం చేసుకునేది, జీతాలు ప్రభుత్వం చెల్లించలేదని యాజమాన్యం నియామకాలు చేసుకుని ప్రభుత్వం జీతాలు చెల్లించే విధానానికి స్వస్తి చెప్పి ప్రభుత్వమే డీయస్సీ ద్వారా నియామకాలు చేపడతామని గత టీడీపీ ప్రభుత్వం జీవో విడుదల చేయడం మూలంగా ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్యాలు కోర్టుకు వెళ్లడం జరిగిందన్నారు. విద్యకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్యాలకు రెండు ఆప్షన్‌లు ఇవ్వడం జరిగిందన్నారు. మీరు పిల్లలతో ఫీజుల రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నారు కాబట్టి మీరే టీచర్ల నియామకం చేసుకుని జీతాలు మీరే చెల్లించి పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచేవిధంగా చూడాలని, లేకపోతే పాఠశాలలను ప్రభుత్వానికి అప్పజెప్పండి, ఉపాధ్యా నియామకాలు, పాఠశాల నిర్వహణ బాధ్యతలు ప్రభుత్వమే తీసుకుంటుందని ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్యాలకు తెలియజేయడం జరిగిందన్నారు. ఎయిడెడ్ పాఠశాలలు ఉన్న భూములను వదులుకోవడానికి ఇష్టంలేని యాజమాన్యాలు అక్కడ పనిచేస్తున్న టీచర్లను ప్రభుత్వానికి సరెండర్ చేసి పాఠశాలలను పడగొట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటున్నారన్నారు. టీడీపీ పరిపాలనలో ఆదోని పట్టణంలో రెండు మున్సిపల్ బడులు మూతబడితే మా ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని చదులరామయ్య స్కూల్‌ను కోట్ల విజయభాస్కర్‌రెడ్డి కాలనీ ప్రారంభించారన్నారు. అలాగే మూతబడిన సంతపేట స్కూల్‌ను అమరావతినగర్ కాలనీలో ప్రారంభించారన్నారు. 5వ తరగతి వరకు ఉన్న పాఠశాలను మూడు సంవత్సరాల్లోనే పదో తరగతి వరకు పెంచేవిధంగా శ్రద్ధ చూపిన ఘనత ఎమ్మెల్యేకే దక్కిందన్నారు. ఇకనైనా విమర్శించే ముందు వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని వారు హితవు పలికారు.

## మైనర్ దొంగ అరెస్టు.. బంగారు నగలు స్వాధీనం



**ప్యాపిలి జూన్22(ప్రభాతవార్త):** మండల పరిధిలోని జలదుర్గంలో గ్రామంలో పెళ్ళి ఊరేగింపులో బ్యాగ్‌ను దొంగతనం చేసిన దొంగను అరెస్టుచేసి బంగారు నగలను స్వాధీనం చేసుకున్నట్లు ప్యాపిలి సిఐ శ్రీరాములు తెలిపారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో దొంగతనం వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలదుర్గం గ్రామంలో ఈ నెల 1న జరిగిన వివాహ మెరవణికి చాగలమర్రికి చెందిన విజయలక్ష్మి వచ్చారని, ప్రధాన కూడలిలో ఉన్న రచ్చబండ వద్ద ఇతర బందువులతో కూర్చుని ఉన్న సమయంలో అక్కడికి వచ్చిన వధువరులు చేస్తున్న డాన్స్ చూడటానికి ముందుకు వెళ్ళిన సమయంలో హ్యాండ్‌బ్యాగ్‌ను అక్కడే ఉంచి బంధువులతో కలిసి పది అడుగుల దూరం వెళ్ళిన సమయంలో బ్యాగ్‌కు చోరీకి గురైనట్లు వివరించారు. మూడున్నర లక్షల రూపాయల విలువ చేసే 13తులాల బంగారు నగలు పోయాయని బాధితురాలి భర్త శ్రీనివాసులు జలదుర్గం పోలీసుస్టేషన్‌లో చేసిన పిర్యాదుపై విచారించి సిసి కెమెరా ఫుటేజ్ ఆధారంగా దొంగతనాన్ని చేధించినట్లు తెలిపారు. డోన్ ప్టటణంలోని శ్రీరామనగర్‌కు చెందిన ఒక మైనర్ దొంగతనం చేసినట్లు గుర్తించి అరెస్టు చేసి అతని నుండి స్వాధీనం చేసుకున్న ఆన్‌కట్ డైమండ్ నెక్లెస్, లక్ష్మీకాసుల హరం, సాదాచైను, ఐదు జతల కమ్మలు, పాపిటి బిల్ల, చేతిసరాలు, ముత్యాల హరం, నల్లపూసల దండ, లక్ష్మీ డాలరు, పచ్చల హరంను పిర్యాదుదారుడైన శ్రీనివాసులుకు అందించినట్లు పేర్కోన్నారు. వైకాపా నాయకులు కొండారెడ్డి, రసూల్ సహకారంతో జలదుర్గం ఎస్సై నరేష్, సిబ్బంది దొంగతనాన్ని చేధించారని తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి ఆరోగ్య చికిత్స చేయండి..

- కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిని రాత్రి వేళల్లో పరిశీలించండి....
- పట్టుమని 10 స్ట్రక్చర్స్‌లేని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి...
- జూనియర్ డాక్టర్లతో పబ్బం గడుపుతున్న ప్రభుత్వ ఆసుపత్రి....
- రాత్రి వైద్యం కోసం వచ్చిన పేషెంట్లకు పరీక్షలను ఉదయానికి రాస్తున్న వైనం....
- ప్రభుత్వ ఆసుపత్రి కంటే ప్రైవేట్ ఆసుపత్రికి పోవడమే మంచిది అన్న తీరులో కోందరు డాక్టర్లు సిబ్బంది ప్రవర్తన....




**కర్నూలు క్రైమ్,21,ప్రభాతవార్త ః** కర్నూలు జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రికి చుట్టుపక్కల జిల్లాలు ప్రాంతాల నుండి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం బాగా అందుతుందని ఆశతో వైద్య చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రిని ప్రజలు ఆశ్రయిస్తున్నారు. ఈ ఆసుపత్రి నందు బహిర్గతంగా మాత్రం నియమ నిబంధనలు పాటిస్తున్నట్లు అనిపిస్తుంది. ఆసుపత్రిలో ప్రతి వార్డు నందు ఏదోఒక సమస్యతో పేషెంట్లు సతమతం అవుతున్నారు.వైద్య చికిత్స వచ్చిన వారు డాక్టర్లను సిబ్బంది ప్రశ్నించలేని పరిస్థితి. రాష్ట్ర ముఖ్యమంత్రి మాత్రం వైద్య రంగానికి పెద్ద పీట వేశారు.ఉదాహరణకు ప్రైవేట్ ఆసుపత్రులలో అత్యవసర విభాగాల్లో నిత్యం ఏసి ఉంటుంది పేషెంట్లను చూడటానికి వెళ్లిన బంధుమిత్రులు కుటుంబ సభ్యులు కూడా అత్యవసర విభాగాల్లోకి చెప్పులు వేసుకొని వెళ్లకూడదని నిక్కచ్చిగా ఉంటూ పేషెంట్ల పట్ల ఎంతో జాగ్రత్తగా వహిస్తారు. కానీ మన కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రం చెప్పులు బయటనే వదిలేలా సేక్యూరిటీ వారు కరకండిగా ఉంటారు.కానీ లోపల మాత్రం పేషేంట్లకు ఏసిలు పనిచేయవు కనీస అవసరాలు వైద్యం కూడా కోందరు డాక్టర్లు నిర్లక్ష్యంతో చేస్తున్నారు.అత్యవసర విభాగంలో కూడా జూనియర్ డాక్టర్స్ చేత వైద్యం ఇప్పిస్తున్నారు.వారు సరిగ్గా స్పందించకపోతే పై డాక్టర్లకు ఫిర్యాదు ఇవ్వడానికి అవార్డు హెచ్వోడిలు ఎవరు ఏమిటి వారి ఫోన్ నెంబర్లు ఏవి అందుబాటులో ఉండవు.అందుబాటులో ఉన్న ఆ వార్డుల స్టాఫ్ నర్సులను డాక్టర్లు ఎవరు అని అడిగిన స్పందించరు. ఇవన్నీ చర్యలు చూస్తుంటే ప్రభుత్వాసుపత్రికి వచ్చే పేద ప్రజలపై ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ డాక్టర్స్ సిబ్బందికి లెక్కనట్లు అని అర్థమవుతున్నట్లు అనిపిస్తుంది. వీరి నిర్లక్ష్యం వల్ల కోన్ని ప్రాణాలు గాలిలో కలిసే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ వైద్యరంగంలో లోపల ఉండే సమస్యల వల్ల వైద్య చికిత్స కోరకు వచ్చిన పేషెంట్లు వారి కుటుంబ సభ్యులు ఎంత ఇబ్బందులకు గురవుతున్నారో అనుభవిస్తున్న వారికే తెలుస్తుంది. వైద్య చికిత్స కోరకే వచ్చే ప్రజలు స్కానింగ్ ఎక్సేరేలకు ఫిలీం ఖరిదు కొరకు ఓపి కౌంటర్లో డబ్బులు వసూళ్ళు చేస్తున్నారు.ఆసుపత్రి అత్యవసర విభాగమైన క్యాజువాలిటిలో వివిధ రకాల సమస్యలతో వచ్చే పేషెంట్లను క్యాజువాలిటికి తీసుకవెళ్ళడానికి పట్టుమని 10 స్ట్రక్చర్స్‌లేని పరిస్థితి నెలకొంది.అత్యవసర విభాగాల్లో చికిత్స పోందుతు మరణించిన బాడిలను గంటల తరబడి వార్డులో ఉంచుతున్నారు.క్యాజువాలిటి సుదులు వేసే కోంతమంది నర్సులు ప్రజలను విసుకుంటు సుదులు వేస్తున్నారు.20 రోజులైన ఏఎంసీ వార్డు నందు ఎసిలు పనిచేయడం లేదు. రాత్రి సమయంలో స్కానింగ్ ఎక్సేరేలను చేయకుండా ఉదయం రామంటున్నారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూరిటీ సిబ్బంది మాత్రం విధుల పట్ల శక్తివంచన లేకుండా సూపర్డ్వెంట్ ఆదేశాల మేరకు అతఃకరణ శుద్ధితో విధులు నిర్వహిస్తున్నారు .అనడానికి ఉదాహరణ హస్పిటల్ క్యాజువాలిటి ఎదురుగా ఉన్న ప్రాగంణమంతా చికిత్స కోసం వచ్చే ప్రజలు ఎవరైనా వాహనాలను నిలపకూడదని సూపరెడ్టెంట్ ఆదేశాలు కాదని నిలిపిన వెంటనే ఆ వాహనాలకు గోలుపులతో తాళాలు వేయండి అని గోలుసులు తాళాలు వేసేందుకు నిక్కచ్చిగా సెక్యూరిటీ సిబ్బంది సిద్దంగా ఉన్నారు.వాహోనాల విషయంలో ఇంత నిక్కచ్చిగా ఉన్న హాస్పిటల్ సూపర్డెంట్ వైద్యం అందించడంలో కూడా అంతే శ్రద్ధ వహిస్తే బాగుంటుందని వాహనదారులు విమర్శించారు. ఇటువంటి పనులు వల్ల సమస్యను పర్కిషరించకపోవడంతో ఈ ప్రభుత వ్ం పై నమ్మకం పోయి కోపంతో మాట్లాడే పరిస్థితిని కొంతమంది ప్రభుత్వాదికారుల నిర్లక్ష్య ధోరణి వల్లే ప్రభుత్వానికి చెడ్డ పేరు నెలకొంది. పై చెప్పిన బాధలన్నీ ఉన్నతాధికారులకు తెలియాలంటే మందిమర్భలంతో ఆసుపత్రి పరివేక్షణ చేయకుండా ఒంటరిగా వచ్చి చేసే అధికారం చెప్పుకోకుండా ప్రాక్టికల్గా అనుభవిస్తే తప్ప పేద ప్రజల కష్టాలు అర్థం కావని ప్రజల భావాణ.ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు రాజకీయ నాయకులు ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రజలకు నీతి నిజాయితీతో వైద్యం అందించే అధికారులకు బాధ్యలు ఇచ్చి ప్రజా మెప్పు పోందాలన్నారు. ఇకనైనా ఈ కర్నూలు ప్రభుత్వ పెద్ద ఆసుపత్రి నందు ప్రతి సమస్యపై ప్రతిక్షణం నిగా ఉంచి ప్రజలకు ఉన్నతమైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాజకీయ నాయకులను జిల్లా ఉన్నతాధికారులను ప్రజా సంఘ నాయకులు ప్రజలు కోరుకుంటున్నారు.

కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ నారేంద్రనాథ్ రెడ్డి వివరాణ ః- ఏఎంసి వార్డులో ఏసిలను ఉపయోగంలోకి తెచ్చేందుకు ప్రభుత్వ ఫండ్స్ రిలిజ్ చేసిందని తెలిపారు.ఆసుపత్రికి స్ట్రక్చర్స్‌ను ఆడక్కతిని నూరు తేస్తే వాటిని ఎవ్వరు విరగకోడుతున్నారో తెలియదు నేను ఏమి చేయను అంటున్నారు. అత్యవసర విభాగాల్లో ఉదయం ఏసిలు అన్ చేయుస్తే వాటిని ఎవరో ఆఫ్ చేస్తున్నారని ఈ విధంగా చేస్తున్నా ందుకు గాను కోత్త పద్దతిని తీసుకవస్తున్నాని ఆయన వివరణ ఇచ్చారు.




## అంగన్‌వాడీలలో కరెంటు లేదు.. ఉక్కపోతతోనే పూర్వ ప్రాథమిక విద్య..!



**మద్దికెర,జూన్ 22,ప్రభాతవార్త :** పిల్లల భవిష్యత్తుకు మొదటి అడుగు అంగన్‌వాడి సెంటర్లు అలాంటి సెంటర్లలో గాలి లేక..వెలుతురు లేక..బిక్కుబిక్కుమంటూ బాలింతలు,పిల్లలు అంగన్‌వాడి సెంటర్లలో గంటల తరబడి ఉండవలసి వస్తుంది. ప్రభుత్వం పిల్లలకు,బాలింతలకు పౌష్టికాహారం అందచేసి అన్ని సౌకర్యాలు కల్పించినప్పటికీ మండల పరిధిలోని పెరవలి అంగన్‌వాడి సెంటర్-1 నందు విద్యుత్ సరఫరా లేకపోవడంతో మేము ఎలా ఆడేది..చదివేది..పాడేది..అంటూ మాకొద్దు బాబోయ్ ఈ అంగన్‌వాడి సెంటర్ అంటూ బాలింతలు,పిల్లలు ఆ సెంటర్‌కి రావడమే మానేస్తామని తెలిపారు. ఈ విషయమై ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా మండలంలో అనేక అంగన్‌వాడి సెంటర్లలో విద్యుత్ లేకపోవడం మా దృష్టికి రావడం జరిగిందన్నారు. ప్రస్తుతం నిర్మింపబడుతున్న అంగన్‌వాడి సెంటర్‌లో విద్యుత్ ఉన్నప్పటికీ పాత సెంటర్‌లో మాత్రమే విద్యుత్ లేకపోవడం వంటి అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. త్వరలోనే పాత అంగన్‌వాడి సెంటర్‌లో కూడా విద్యుత్ సరఫరా అందేలా చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలను తనిఖీ చేసిన డీఈఓ



**గడివేముల, జూన్22, ప్రభాతవార్త ;** గడివేముల మరియు గడిగరేవులలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను గురువారంనాడు జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) సుధాకర్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణ తీరును డీఈఓ పరిశీలించారు. అలాగే మనబడి నాడు-నేడులో భాగంగా పాఠశాలలో చేపడుతున్న నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పక పాటించాలని, పనులు ఎంతవరకు వచ్చాయన్న వివరాలను ఆరా తీశరు. జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీ వివరాలను యాప్‌లో పొందుపరచాలని, త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 విమల వసుంధరాదేవి, ఇన్‌చార్జి హెచ్‌ఎం దస్తగిరమ్మ పాల్గొన్నారు.

## మా ప్రాణం ఉన్నంత వరుకు పేదలకు సేవలు



**నంద్యాల క్రైం, జూన్ 22, ప్రభాతవార్త:** మా ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవలు చేస్తామని ఎప్పుడు, ఎల్లప్పుడు సహాయం చేయడానికి వెనుకాడమని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం సీనియర్ ముస్లీం మైనార్టీ నాయకులు జీఎం గౌస్ టిడిపి పార్టీని వీడి 300 మంది కార్యకర్తలతో కలిసి నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష అధ్వర్యంలో తెదేపాను వీడి వైసీపీ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఎమె మ్మెల్యే మాట్లాడుతూ టిడిపి పార్టీ నుండి స్వచ్ఛదంగా జీఎం గౌస్ వైసీపీ పార్టీలోకి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. టిడిపి విధానాలు నచ్చక విసుగుచెందిన వారు వైసీపీ పార్టీ అదినాయకుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనకు అకర్శితులై పార్టీలోకి ఆహ్వానిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి నంద్యాలలో శిల్పా కుటుంబానికి ముస్లీం మైనార్టీలు వెన్నముకగా ఉన్నారన్నారు. తెదేపా నాయకులు ముస్లీం మైనార్టీలను ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకొని గాలికివదిలేశారని విమర్శించారు. వైయస్ఆర్ పార్టీలో ముస్లీం మైనార్టీలకు జగన్ ప్రభుత్వంలో మంత్రి పదవులు, ఎమ్మెల్సీ, చైర్మన్ల పదవులను కల్పించారని ప్రప్రథంగా ముస్లీం మైనార్టీ మహిళకు చైర్మన్ పదవి ఇవ్వడం జరిగిందన్నారు. ఉప ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు మైనార్టీ నాయకుడు ఇసాక్‌బాషకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని పేర్కొన్నారు. వైసీపీలో మైనార్టీలకు సమాన అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు. శిల్పా కుటుంబం ఈస్థాయిలో ఉందంటే అది ముస్లీం మైనార్టీల అశీస్సులు, సహకారం, ప్రొత్సాహం వల్లే అని పేర్కొన్నారు. శిల్పా కుటుంబంతో ఉన్న వారికి ఏదో ఒకరోజు పదవులు తప్పక అలంకరిస్తారని ఓపిక పట్టాలన్నారు. నాలుగు సంవత స్రాల వైసీపీ పాలనలో నంద్యాల్లో చేసిన అభివృద్ధి గమనించాలన్నారు. మెడికల్ కళాశాల, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, ఐటిఐ కళాశాల, బాలికల జూనియర్ కళాశాల నిర్మాణం, డిగ్రీ కళాశాల గదుల నిర్మాణం ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డా.వైయస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ముస్లీం మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్ కల్పిస్తే జగన్ ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ పథకం అనేక పథకాలు ప్రవేశపెట్టి నిరుపేదల దరికి చేర్చడం జరిగిందన్నారు. శిల్పా కుటుంబం అంటే నమ్మకం. ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, జీఎం గౌస్, మున్సిపల్ చైర్మన్‌లు మాట్లాడుతూ నిబద్ధతతో ముస్లీం మైనార్టీలకు జగన్ ప్రభుత్వంలో పెద్ద పీట వేసిందన్నారు. తెదేపా ప్రభుత్వ పాలనలో మైనార్టీలకు మొండిచేయి చూపిందన్నారు. మైనార్టీలకు వైసీపీ పార్టీతో భవిష్యత్తు ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి పార్టీ కనుమరుగవుతుందని ఏద్దేవా చేశారు. మరోసారి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డికి అవకాశం కల్పించి వైసీపీ పార్టీ జెండాను ఎగురవేయాలని స్పష్టం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, మరోరికి తీవ్రగాయాలు




**నంద్యాల క్రైం, జూన్ 22, ప్రభాతవార్త:** నంద్యాల మండలం కానాలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంకటేశ్వర్లు (40) అనే వ్యక్తి మృతిచెందాడు. మరో వ్యక్తి ఈశ్వరయ్యకు తీవ్రగాయాలు అయ్యాయి. నంద్యాల నుండి బైక్‌పై వెంకటేశ్వర్లు, ఈశ్వరయ్యలు కలిసి మోటార్ బైక్‌పై వస్తుండగా కోవెలకుంట్ల నుండి మట్టిలోడ్ ట్రాక్టరు మలుపుదగ్గర బైక్‌ను ఢీకొనడంతో వెంకటేశ్వర్లు అక్కడికక్కడే మృతిచెందారు. ఈశ్వరయ్య పరిస్థితి విషమంగా మారింది. ట్రాక్టరు డ్రైవర్ అతివేగమే ప్రమాదానికి కారణమని మృతుని బంధువులు అరోపిస్తున్నారు. సంఘటన తెలుసుకున్న నంద్యాల అర్బన్ పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకొని పరిశీలించి ఈమేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున నట్లు పోలీసులు తెలిపారు.

## ఖరీఫ్ సీజ్‌కు రాయితీతో సర్వ సిద్దము : డిఎఓమోహన్‌రావు



**నంద్యాల,జూన్ 22,ప్రభాతవార్తప్రతినిధి :** ఖరీప్ సీజన్ అరంభము అయిన దృశ్యము జిల్లాలో ఉన్న రైతుల కోసం ఎరువులు, రాయితీతో విత్తనాలు అన్ని సర్వము సిద్ధ ంగా ఉంచా మని డిఎఓ మోహన్‌రావు చెప్పా రు. గురువారము అయన మాట్లాడుతూ 2023 ఖరీప్ సీజన్ జూన్ మాసము రెండ వ వార ము నుండి మొదలు అయిందని చె ప్పారు. ఇందు కోసం జిల్లా కలెక్టరు అదేశాల మేరకు రైతులకు కావల్సి న విత్తనాలు ఎరువులు అయా రైతు భరోసా కేంద్రాల్లో సిద్దంగా ఉంచామని చెప్పారు. 2023 సీజన్‌లో ప్రభుత్వం సబ్సిడీ కింద విత్తనాలు సరఫరా నిమిత్తము కంది 500క్విం టాలు, మినుములు 85క్వింటాలు, పెసలు 18క్విటాలు, కొర్రలు16క్వింటాలు వేరుసె నగ 3560క్వింటాలు, మరియు పచ్చిరొట్టె విత్తనాలు జీలుగ 3993 క్విం టాలు, మన జిల్లాకు కేటియించిందని చెప్పారు. ఇది పూర్తి స్థాయిలో డిక్రేష్ యాప్ ద్వారా రైతు భరోసా కేంద్రం నందు రైతులకు అంద చేయడము జరుగు తుందని చెప్పారు.దీనితో నంద్యాల జిల్లాలో ఖరీప్ సీజన్‌కు విత్తనాల కొరత లేదన్నారు.

**గ్రామీణ విత్తన పథకము :** గ్రామీణ విత్తన పథకముద్వారా కంది ఐసిపిల 87119 అను రకమును 36క్వింటాలు వరి యన్‌డియల్‌అర్7 రకము 300క్వింటాలు వరి బిపిటి-5204 రకము 487.5క్వింటాలు నందికోట్కూరు, నంద్యాల, అళ్లగడ్డ,అత్మకూరు మరియు డోన్ సబ్ డివిజన్‌ల పరిదిలోని వివిద మండలాలకు రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీ చేయబడిందని చెప్పారు. కావున రైతుల కోరిక మేరకు విత్తనాలను సమృద్ధిగా ఉంచామని చెప్పారు. విత్తనాలు సంబందించిన లేదా విత్తన వ్యాపార దుఖానాలకు సంబందించిన ఏ సమస్య ఉన్నను రైతులు తక్షణమే జిల్లా వ్యయసాయ అదికారి నా దృష్టికి తీసుకుని రావాలని కోరారు.తనసెల్ నెంబరు 8331057582కు పోన్ చేసి సమస్యలను వివరించాలని చెప్పారు.

**నందా ్యల జిల్లాలో ఎరువులు పుల్,,**నందా ్యల జిల్లాలో రైతుల అవసరాలకు కావల్సి న ఎరువులు స్టాక్ ఉంచామని డిఎఓ మోహన్‌రావు చెప్పారు. ఈ నెలలో మన జిల్లాకు 4300మెట్రిక్ టన్నుల యూరియి, 3850మెట్రిక్ టన్నుల డిఎపి అవసరము కాగా ప్రస్తుతము యూరియ 15170 మెట్రిక్‌టన్నులు, 14084 మెట్రిక్ టన్నుల డిఎపి అలాగే యన్‌పికె కాంప్లెక్సు ఎరువులు 3565మెట్రిక్‌టన్నులు అందుబాటులో ఉంచామని చెప్పారు. ఇందులో బాగంగా ఈ సంవత్సరము ఖరీప్ ,రబీ అర్బికేల ద్వారా 88400 వేల మెట్రిక్ టన్నులు రైతులకు అందుబాటులో ఉంచాలని నిర్దేశిం చడము జరిగిందని చెప్పారు. అలాగే జిల్లా కలెక్టరు అదేశాల మేరకు మండల స్థాయి, గ్రామ స్థాయి వరకు పర్యవేక్షణ కమిటిలు ఏర్పాట్లు చేయడము జరిగిందని చెప్పారు. ప్రతి రైతు భరోసా కేంద్రము నందు మండలానికి సంబందించిన కమిటి మండల వ్యవసాయ అదికారి మండల రెవెన్యు అదికారి మరియు పోలీసు స్టేషన్ అఫీసరు గ్రా మానికి సంబందించిగ్రామీణ వ్యవసాయ అదికారి గ్రామీణరెవెన్యు అదికారి మహిళా పోలీసు అదికారిలతో కూడిన బృందము రైతు భరోసా కేంద్రాలనందు జిల్లా అదికా రి,గ్రామీణ స్థాయిల్లో మండల స్థాయిల్లో ఉన్న పర్యవేక్షణ అదికారులను సంద్రించాలని కోరారు.